AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
epaper.aakshitha.com




BHUVI
Alkaline Water
Extra Hydrating than other water
Restores Ph balance in the body
Help's reduce signs of aging
increases Energy levels.
For Franchise Contact :
Cell : 9440469321 | 9010879980
6281201142 | 9959623321

akshithanews akshithatelugudaily

సంపుటి : 14 సంచిక : 179 | శనివారం 24, ఫిబ్రవరి 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00

## తెలంగాణలో ఐఏఎస్ అధికారుల బదిలీ

తెలంగాణలో పలువురు ఐఏఎస్ అధికారులు బదిలీలు అవగా.. పలువురికి పదోన్నతులు లభించాయి. ఈ మేరకు ప్రభుత్వ సీఎస్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇరిగేషన్ స్పెషల్ సెక్రెటరీగా ప్రశాంత్ పా టిల్, జనగాం కలెక్టర్‌గా రిజ్వన్ భాష షేక్‌ను నియమి స్తూ ఆదేశాలు జారీ అయ్యాయి. సిద్దిపేట కలెక్టర్‌గా మను చౌదరి ఐఏఎస్ నియమితులయ్యారు.



## లాస్య నందిత అకాలమరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది

ఎమ్మెల్యే లాస్య నందిత అకాల మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కంటోన్మెం ట్ శాసన సభ్యురాలు లాస్య నందిత అకాలమరణం తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింద న్నారు.



## హైకోర్టులో రాహుల్ గాంధీకి ఎదురుదెబ్బ

రాహుల్ గాంధీకి జార్కండ్ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. తనపై నమోదు అయిన నేరాభియోగ పరువునష్టం కేసును కొట్టివేయాలని రాహుల్ గాంధీ పెట్టుకున్న అభ్యర్థనను హైకోర్టు తిరస్కరించింది.



2లో

# సమ్మక్క-సారలమ్మ స్ఫూర్తితో ఇందిరమ్మ రాజ్యం

- మేడారం జాతరను కేంద్రం ఎందుకు విస్మరిస్తుంది
- ప్రధాని జాతరకు రావాలి
- సమ్మకను దర్శనం చేసుకోకపోవడంతోనే కెసిఆర్ మూల్యం చెల్లింపు
- బిజెపికి కూడా అదే గతి పడుతుంది
- 27న మరో 2 గ్యారంటీలు
- ప్రియాంక చేతుల మీదుగా ప్రారంభం
- తమకు పదవులు అమ్మవారి దీవెనతోనే...
- జాతరకు రూ.110 కోట్లు
- సమస్యలు పరిష్కరించడమే తమ లక్ష్యం
- అమ్మవార్లకు సిఎం రేవంత్ ప్రత్యేక పూజలు
- సిఎంకు అతిథి మర్యాదలతో సత్కారం

మేడారం మహాజాతరపై కేంద్ర ప్రభుత్వానికి ఎందుకింత వివక్ష అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. మంత్రి సీతక్క కృషితో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్ర పండుగగా మేడారం జాతరను ప్రకటించారని గుర్తుచేశారు. కుంభ మేళాను కేంద్ర ప్రభుత్వం జాతీయ పండుగగా గుర్తించినప్పుడు.. సమ్మక్క- సారలమ్మ జాతరను గుర్తిస్తే తప్పేంటీ అని సీఎం రేవంత్‌రెడ్డి నిలదీశారు.





## ఎమ్మెల్యే లాస్య నందిత భౌతిక కాయానికి నివాళి అర్పించిన కేసీఆర్



హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :

రోడ్డు ప్రమాదంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఆమె భౌతికకాయానికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నివాళి అర్పించారు. హైదరాబాద్ కారా?నాలోని నందిత నివాసానికి వెళ్లిన కేసీఆర్ ఆమె భౌతికకాయంపై పుష్పగుచ్ఛం ఉంచి అంజలి ఘటించారు. అనంతరం లాస్య నందిత తల్లి, మాజీ ఎమ్మెల్యే సాయన్న సతీమణి, ఇతర కుటుంబ సభ్యులను కేసీఆర్ పరామర్శించారు. ఈ సందర్భంగా కేసీఆర్ వెంట హరీశ్‌రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితరులు ఉన్నారు.

## కారు ప్రమాదంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత మృతి

వివరాలు 2లో..



## కేసీఆర్ పాపాల ఫలితమే బీఆర్ఎస్ ఓటమి..

కొమురం భీం,అక్షిత ప్రతినిధి :

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కుటుంబ పాలన ఖతమైందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. నేడు బీజేపీ విజయ సంకల్ప యాత్రలో కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ పాపాల ఫలితంగానే బీఆర్ఎస్ ఓడిపోయిందన్నారు. ఫామ్ హౌస్‌కు వెళ్లి కాలు విరగొట్టుకున్నాడన్నారు. బీఆర్ఎస్ పార్టీకి ఓటేస్తే వృథా అవుతుందన్నారు. ఆ పార్టీ ఒక్క ఎంపీ సీటు గెలిచినా.. తెలం గాణకు లాభం లేదని.. గెలవకున్నా రాష్ట్రానికి నష్టం ఉండదన్నారు. మోసపూరిత కాంగ్రెస్‌ను కూడా నమ్మొద్దని.. అవినీతి కి చిరునామా ఆ పార్టీ అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.





## గవర్నర్ తమిళిసై.. నిలువెత్తు బంగారం సమర్పణ..

వార్త 2లో



## 26న విచారణకు రావాలి

- లిక్కర్ కేసులో కవిత నిందితురాలే..
- తాజాగా సీబీఐ నోటీసులు

హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :

లోక్‌సభ ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో బీఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కీలక మలుపు తీసుకుంది. ఎమ్మెల్సీ కవితను నిందితురాలిగా పరిగణిస్తూ కేసులో సీబీఐ ఆమె పేరును చేర్చింది. ఈ మేరకు కవితకు నోటీసులు జారీ చేసింది. ఈ నెల 26న ఢిల్లీలోని సీబీఐ ఆఫీసుకు విచారణకు రావాలని నోటీసులలో స్పష్టంగా పేర్కొన్నారు. కాగా, ఈ కేసులో ఇప్పటికే కవితను ఎన్ ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) పలుమార్లు ప్రశ్నించిన విషయం తెలిసిందే. ఈడీ తనను విచారించడంపై కవిత సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ప్రస్తుతం ఈ కేసు సుప్రీంకోర్టులో విచారణ జరుగుతోంది. విచారణ పూర్తయ్యే వరకు కవితపై ఎలాంటి చర్యలు తీసుకొవద్దని ఈడీని సుప్రీంకోర్టు ఆదేశించింది. అయితే, పార్లమెంట్ ఎన్నికల వేళ ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కవితకు మరోసారి నోటీసులు రావడం పొలిటికల్ సర్కిల్స్ లో హాట్ టాపిక్‌గా మారింది.



వివరాలు 2లో..

## లాస్య నందిత భౌతికకాయానికి సీఎం రేవంత్ రెడ్డి నివాళి

## కారు ప్రమాదంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత మృతి

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

సికింద్రాబాద్ కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత కన్నుమూశారు. ఓఆర్ఆర్పై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎమ్మెల్యే అక్కడికక్కడే మృతిచెందారు. పటాన్‌చెరూ సమీపంలో ఓఆర్ఆర్పై ఆమె ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి రెయిలింగ్‌ను ఢీకొట్టింది. దీంతో తీవ్రంగా గాయపడిన ఆమె ఘటనా స్థలంలోనే మరణించారు. కారు డ్రైవర్‌కు తీవ్రంగా గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. డ్రైవర్‌ను దవాఖానకు తరలించారు. దైవదర్శనానికి వెళ్లివస్తుండగా ప్రమాదం జరిగినట్లు తెలుస్తున్నది. సీనియర్ నేత, ఎమ్మెల్యే సాయన్న మరణంతో ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఆయన కూతురు లాస్య నందితకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కంటోన్మెంట్ సీటు ఇచ్చారు. బీజేపీ అభ్యర్థిపై ఆమె విజయం సాధించిన విషయం తెలిసిందే.

## వారికి కుటుంబమే ముఖ్యం.. పేదల ప్రయోజనాలు పట్టవు

### విపక్ష కూటమిపై మోదీ ఫైర్



**వారణాసి, అక్షిత ప్రతినిధి :**

యూపీలోని వారణాసి వేదికగా విపక్ష ఇండియా కూటమిపై ప్రధాని నరేంద్ర మోదీ విరుచుకుపడ్డారు. ఇండియా కూటమి వారి కుటుంబాల కోసం పనిచేస్తుందని పేదల సంక్షేమం వారికి పట్టదని ఆరోపించారు. విపక్ష కూటమి కులం పేరుతో కలహాలకు దిగుతూ దళితులు, అణగారినవర్గాల సంక్షేమానికి ఉద్దేశించిన పథకాలను వ్యతిరేకిస్తోందని దుయ్యబట్టారు. పేదల సంక్షేమం పేరుతో విపక్ష నేతలు తమ కుటుంబాల కోసం రాజకీయాలు చేస్తున్నారని ప్రధాని మండిపడ్డారు. వారణాసిలో శుక్రవారం సంత్ రవిదాస్ జయంతోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధాని ప్రసంగించారు. సంత్ రవిదాస్ జీ ఆలోచనలను తమ ప్రభు త్వం ముందుకు తీసుకువెళుతోందని వివరించారు. బీజేపీ ప్రభుత్వం అందరి కోసం పనిచేస్తుందని, ఈ ప్రభుత్వ పథకాలు అందరికీ వర్తిస్తాయని చెప్పారు. సమాజంలోని ప్రతి ఒక్కరి అభ్యున్నతి కోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. సమాజంలో అణగారిన వర్గాలకు ప్రాధాన్యత దక్కినప్పుడే సమానత్వం సిద్ధిస్తుందని అన్నారు. అభివృద్ధికి దూరంగా ఉన్న వర్గాలను కలుపుకుపోయేలా గత పదేండ్లుగా కసరత్తు సాగుతోందని చెప్పారు. గతంలో పేదలను చివరి వ్యక్తులుగా చూసే పరిస్థితి ఉండేదని, తమ హయాంలో వారికోసం భారీ పథకాలకు రూపకల్పన చేశామని ప్రధాని మోదీ వెల్లడించారు.

## గవర్నర్ తమిళిసై.. నిలువెత్తు బంగారం సమర్పణ..

**మేడారం, అక్షిత ప్రతినిధి :**

మేడారం సమక్క - సారమ్మ మహా జాతర వైభవంగా జరుగుతోంది. ఇప్పటికే పెద్దసంఖ్యలో భక్తులు మేడారంకు చేరుకుని మొక్కులు చెల్లించుకుంటున్నారు. శుక్రవారం రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్, కేంద్ర మంత్రి అర్జున్ ముండా మేడా రం చేరుకున్నారు. ఈ సందర్భంగా గవర్నర్, కేంద్రమంత్రి నిలు వెత్తు బంగారం సమర్పించి అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకు న్నారు. అనంతరం తమిళిసై, అర్జున్ ముండా వనదేవతలను దర్శించుకున్నారు.

**ఇది గొప్ప జాతర: గవర్నర్**

దర్శనానంతరం గవర్నర్ మీడియాతో మాట్లాడుతూ.. దేశ, రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని సమ్మక్క సారలమ్మను కోరా నని తెలిపారు. ఇది గొప్ప జాతర అని కొనియాడారు. లక్షల కొద్దీ ప్రజలు తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకుంటున్నారని తెలిపారు. "నేను గవర్నర్‌గా మూడోసారి మేడారం జాతరకు రావడం నా అదృష్టం" అని గవర్నర్ తమిళిసై హర్షం వ్యక్తం చేశారు.

**ఆనందంగా ఉంది: అర్జున్ ముండా**

ఇది దేశంలోనే అతిపెద్ద ఆదివాసి జాతర అని కేంద్రమంత్రి అర్జున్ ముండా అన్నారు. పలు రాష్ట్రాల నుంచి భక్తులు, ఆదివాసీలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారన్నారు. సమ్మక్క సారలమ్మను దర్శించుకోవడం ఆనందంగా ఉందని కేంద్రమంత్రి అన్నారు.

**వైభవంగా....**

కాగా.. సమ్మక్క-సారలమ్మల నామస్మరణతో మేడారం మహా జాతర ప్రాంగణం మార్మోగు తోంది. అమ్మవార్లకు పసుపు, కుంకుమ, ఎత్తు బంగారాలను భక్తులు సమర్పిస్తున్నారు. ఇప్పటికే గద్దెలపైకి సమక్క సారలమ్మలు చేరుకోవడంతో అమ్మవార్లను దర్శించుకునేందుకు పెద్దసంఖ్యలో భక్తులు తరలివస్తున్నారు. ఈనెల 21 నుంచి జాతర ప్రారంభమవగా.. నాలుగు రోజుల పాటు వనదేవతల జాతర జరుగనుంది. తిరిగి అమ్మవార్ల వనప్రవేశంతో జాతర ముగియనుంది.

## లాస్య నందిత భౌతికకాయానికి సీఎం రేవంత్ రెడ్డి నివాళి

**సికింద్రాబాద్,అక్షిత ప్రతినిధి :**

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందితభౌతికకాయానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాళులర్పించారు. సికింద్రాబాద్ కారా?నాలోని ఆమె నివాసానికి వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చారు. సీఎం వెంట మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, తదితరులు ఉన్నారు. కాగా.. కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత మృతి చెందారు. పటాన్‌చెరు సమీపంలో ఓఆర్ఆర్పై ఆమె ప్రయాణిస్తున్న కారు అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. దీంతో లాస్య నందిత అక్కడికక్కడే మరణించారు. ఈ ప్రమా దంలో కారు డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. అతడిని చికిత్స నిమిత్తం దగ్గరలోని ఆసుపత్రికి తరలించారు. నందిత మృతితో కుటుంబ సభ్యులు, అభిమానులు, అనుచరులు కన్నీరుమున్నీరవుతున్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సికింద్రాబాద్ కంటోన్మెంట్ నుంచి లాస్య నందిత ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. గతేడాది ఫిబ్రవరిలో ఆమె తండ్రి, ఎమ్మెల్యే సాయన్న మృతి చెందారు. ఇటీవల నల్గొండ సభకు వెళ్లిన సమయంలోనూ నందిత కారుకు ప్రమాదం జరిగింది. అప్పుడు స్వల్ప గాయాలతోనే ఆమె బయటపడ్డారు.

# సమ్మక్క-సారలమ్మ స్ఫూర్తితో ఇందిరమ్మ రాజ్యం

### 27న రెండు హామీల అమలు

### రూ.2 లక్షల రుణమాఫీపై త్వరలోనే రైతులకు శుభవార్త

### సమ్మక్క సారలమ్మ ఆశీర్వాదంతోనే తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం

### సీఎం రేవంత్ రెడ్డి

### త్వరలోనే ప్రెస్ అకాడమీ

**మేడారం, అక్షిత ప్రతినిధి :**

ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో భాగంగా రూ.500కే గ్యాస్ సిలెండర్, తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతి పేదవానికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇచ్చే కార్యక్రమాన్ని ఈ నెల 27వ తేదీన ప్రారంభించనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. కార్యక్రమానికి ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ ముఖ్య అతిథిగా హాజరవుతారని ముఖ్యమంత్రి వెల్లడించారు. రాష్ట్రంలో ఉన్న చిక్కుముడులు విప్పుతూ, ప్రజా సమస్యలు పరిష్కరిస్తున్నామని, ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్య పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచామన్నారు. మేడారం మహా జాతర సందర్భంగా శ్రీ సమ్మక్క-సారలమ్మలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిలువెత్తు బంగారం (బెల్లం), పసుపు, కుంకుమ,గాజులు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విలేకరులతో




మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతిహామీని అమలు చేస్తామన్నారు. రైతులకు ఇచ్చిన రూ.2లక్షల రుణమాఫీనిపై బ్యాంకులతో చర్చిస్తున్నామని, త్వరలోనే రైతులకు మంచి శు భవార్త చెప్పబోతున్నామని ముఖ్యమంత్రి అన్నారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సుప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.పది లక్షలకు పెంచామని గుర్తు చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతిహామీని అమలు చేస్తామని ముఖ్యమంత్రి పునరుద్ఘాటించారు. అధికారంలోకి వచ్చిన 60 రోజుల్లోనే 25 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని, 6,956 మంది స్టాఫ్ నర్సుల నియామకం, 441 సింగరేణి ఉద్యోగులు, 15 వేల పోలీసు, ఫైర్ డిపార్టుమెంట్ ఉద్యోగాలు భర్తీ చేశామని ముఖ్యమంత్రి తెలిపారు. మార్చి 2వ తేదీన మరో 6 వేలపైచిలుకు ఉద్యోగాలు భర్తీ చేయబోతున్నామన్నారు. రెండు లక్షల ఖాళీలు భర్తీ చేస్తామని చెప్పామో...దానికి తగినట్లు 25 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని, వాటిని ప్రజలకు కనిపించేలా.. కుళ్లుకుంటున్న వారికి వినిపించేలా ఎల్‌బీ స్టేడియంలో నే వేలాది మంది సమక్షంలో వారికి నియామక పత్రాలు ఇచ్చామని ముఖ్యమంత్రి తెలిపారు. ఉద్యోగాలు ఇచ్చినా ఇవ్వలేదంటూ మామాఅల్లుళ్లు ,తండ్రీకొడుకలు తమ ప్రభుత్వంపై గోబెల్స్‌లా అబద్ధపు, తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. గ్రామీణ ప్రాంతాల్లో యువకులకు ఉద్యోగాలు కల్పించేందుకు పది స్కిల్ యూనివర్సిటీలు ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు.

### త్వరలోనే ప్రెస్ అకాడమీ ఛైర్మన్‌ను నియమిస్తాం...

త్వరలోనే ప్రెస్ అకాడమీ ఛైర్మన్‌ను నియమిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. తాము అధికారంలోకి వచ్చి వంద రోజులు కాలేదని, పదేళ్లు ఓపిక పట్టారని, త్వరలోనే జర్నలిస్టుల అన్ని సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ప్రభుత్వాన్ని తేవడంతోనే జర్నలిస్టుల పని అయిపోలేదని కుట్రలు, కుతంత్రాలను తిప్పికొట్టడానికి సహకరించాలని ముఖ్యమంత్రి కోరారు. వాళ్లు ఇద్దరి (బీజేపీ-బీఆర్ఎస్‌ను ఉద్దేశించి) సమన్వయం మీకు తెలుసని, ఉదయం, సాయంత్రం మాట్లాడుకుంటున్నారని ముఖ్యమంత్రి తెలిపారు. పది సీట్లు బీజేపీకి, ఏడు సీట్లు కేసీఆర్‌కు మాట్లాడుకొని ఎన్నికలకు రాబోతున్నారని, ఆ చీకటి ఒప్పందాన్ని మీడియా మిత్రులు తిప్పికొట్టాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

### సమ్మక్క-సారలమ్మల స్ఫూర్తితో....

సమ్మక్క-సారలమ్మ ఆశీర్వాదంతోనే తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో మంచి వర్షాలు పడి పాడిపంటలతో ప్రజలు విలసిల్లాలని, తెలంగాణలోని నాలుగు కోట్ల ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని సమ్మక్క సారలమ్మను వేడుకున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ ప్రాంతంతో, ఈ ప్రాంత శాసనసభ్యురాలు, మంత్రి సీతక్కతో తనకున్న వ్యక్తిగత అనుబంధం.. రాజకీయంగా తామిద్దరం కలిసి చేసిన ప్రయాణం అందరికీ తెలుసని ముఖ్యమంత్రి అన్నారు. తాము ఏ ముఖ్య కార్యక్రమం తీసుకున్నాఇక్కడ సమ్మక్క-సారలమ్మ ఆశీస్సులు తీసుకొనే మొదలుపెట్టామన్నారు. 2023, ఫిబ్రవరి ఆరో తేదీన హాత్ సే హాత్ జోడోను ఇక్కడ నుంచే ప్రారంభించామని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. ప్రజా తీర్పు కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉంటుంది.. కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజా ప్రభుత్వ ఏర్పడుతుందని తాము ఆనాడే చెప్పామన్నారు. రాబోయే సమ్మక్క సారలమ్మ జాతరను భక్తులకు అసౌకర్యం కలగకుండా, అన్నిరకాల ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించి చేస్తామని ఆనాడే చెప్పామని, అలానే చేశామన్నారు. అమ్మల ఆశీస్సులతో సీతక్క, కొండా సురేఖ మంత్రులయ్యారని, తమందరికీ వివిధ హెూదాలు, బాధ్యతలు వచ్చాయనన్నారు. ఆ బాధ్యతతోనే సుమారు ఒక కోటి యాభై లక్షల మంది భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగొద్దని, ఏర్పాట్లలో లోపం ఉండదనే ఉద్దేశంతో తమ ప్రభుత్వం రూ.110 కోట్లను జాతరకు కేటాయించిందని ముఖ్యమంత్రి తెలిపారు. ఎన్నికలు పూర్తికాగానే జాతరపై దృష్టి పెట్టాల్సి రావడంతో మంత్రులు సీతక్క, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలను బృందంగా ఏర్పాటు చేసి సమన్వయంతో పనులు చేయించినట్లు చెప్పారు. ఆడ బిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడమే తమ ప్రభుత్వ తొలి నిర్ణయమని, జాతరకు ఆడ బిడ్డలు పెద్ద ఎత్తున వస్తున్న నేపథ్యంలో ఆరు వేల ఆర్టీసీ బస్సులతో రవాణా సౌకర్యం ఏర్పాటు చేశామని, అన్ని డిపోల నుంచి బస్సులను ఇక్కడి పంపాలని ఆదేశించడంతో పాటు అదనంగా వంద కొత్త బస్సులు కొనుగోలు చేసి జాతరకు వాటిని వినియోగించామని ముఖ్యమంత్రి వెల్లడించారు. రాష్ట్రంలో 18 కోట్ల మంది ఆడ బిడ్డలు ఉచిత బస్సులు వినియోగించుకున్నారని, జాతరకు లక్షలాది మంది మహిళలు వచ్చేందుకు ఉచిత బస్సు ప్రయాణం ఉపయోగపడిందని ముఖ్యమంత్రి అన్నారు. సమ్మక్క-సారలమ్మ అంటేనే పోరాట స్ఫూర్తి అని, ప్రజలపై ఆధిపత్యం చలాయించాలనుకున్న, ప్రజలను పీడించైనా పన్నులు వసూలు చేయాలనుకున్న రాజులను పేదలు, ఆదివాసీ బిడ్డలైన తల్లీబిడ్డలు, తండ్రీ కొడుకులు అంతా కలిసికట్టుగా పోరాడారని ఆయన కొనియాడారు. బడుగుల, ఆదివాసీల పక్షాన కొట్లాడి నేలకు ఒరిగినందునే వందల సంవత్సరాలైనా సమ్మక్క సారలమ్మను దేవుళ్లుగా కొలుస్తున్నామని ముఖ్యమంత్రి అన్నారు. తమను నమ్ముకున్న ప్రజల కోసం నిలబడి పాలకులతో కొట్లాడినందుకు అమరులై వారు దేవతలుగా వెలిశారని ముఖ్యమంత్రి శ్లాఘించారు. ఆనాటి నుంచి ఈనాటి వరకు పాలకుడు ప్రజలను వేధించినప్పుడు, పీడించినప్పుడు, ఆధిపత్యం చలాయించాలనుకుప్పుడల్లా ఎవరో ఒకరు నిలబడతారని, నిలబడ్డవాడు, నిటారుగా నిలబడి పేద ప్రజల పక్షాన కొట్లాడినవాడు విజయం సాధిస్తారనే స్ఫూర్తిని సమ్మక్క-సారలమ్మ నుంచి తాము పొందామని ముఖ్యమంత్రి అన్నారు. ఆ స్ఫూర్తితోనే పదేళ్లుగా పాలకులు చేస్తున్న అరాచకాన్ని, దోపిడీని, ప్రజలపై ఆధిపత్యం చలాయించాలనుకొని తామే రాజులం, శాశ్వతం అనుకున్న వారిపై తిరగబడి ప్రజల తరఫున కొట్లాడామన్నారు. ఆ రోజు ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొని నిలబడినందునే ఈ రోజు పేదల ప్రభుత్వం ఏర్పడిందని ముఖ్యమంత్రి తెలిపారు. సమ్మక్క-సారలమ్మల స్ఫూర్తి ప్రజాస్వామిక దేశంలో తెలంగాణ రాష్ట్రంలో తమందరిని ప్రభావితం చేసి పోరాటంలో ముందుకు నడిపినందునే ఈరోజు ప్రజా ప్రభుత్వం ఏర్పడిందన్నారు. ప్రజా పాలన ద్వారా ప్రజలకు చేరువై ప్రజల సమస్యలు పరిష్కరించడానికి తమ శాయశక్తులా కృషి చేస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. తమ ప్రయత్నాలతో నూటికి నూరు శాతం సమస్యలు పరిష్కారమయ్యాయని తాను అనననని, కానీ ఈ ప్రభుత్వం మాది, ఈ ప్రభుత్వానికి మా సమస్యలు చెప్పుకోవచ్చని, ఈ ప్రభుత్వం దగ్గరకు మేం వెళ్లొచ్చు, ఈ ప్రభుత్వం తమ వద్దకు వస్తుందని, మా గ్రామాల్లో మా మాట వింటుంది... మా సమస్యలు పరిష్కరిస్తుంది, తండాలు, గూడేల్లో కూడా ప్రజా పాలన ప్రజలకు చేరువవుతందనే ఒక భరోసా, విశ్వాసాన్ని ఈ 75 రోజుల్లో తాము కల్పించే ప్రయత్నం చేశామని ముఖ్యమంత్రి అన్నారు. భవిష్యత్తులోనూ ఈ స్ఫూర్తిని కొనసాగిస్తామని, తమది ప్రజల ఎజెండా అని, ప్రజలు ఏం అంశాలను తమ దృష్టికి తీసుకువస్తున్నారో వాటినే ప్రజల ఎజెండాగా మార్చి ప్రభుత్వ విధానాలుగా మార్చి ముందుకు వెళుతున్నట్లు ముఖ్యమంత్రి వివరించారు.

### ప్రధానమంత్రి సందర్శనకు రావాలి...

దక్షణ కుంభమేళాలాంటి ఈ జాతరకు కోటిన్నర మంది భక్తులు వస్తున్నా కేంద్ర ప్రభుత్వం దీనిని జాతీయ పండగగా గుర్తించడం లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మేడారం జాతరను జాతీయ పండగగా గుర్తించాలని తాము ఎన్ని సార్లు కోరినా అలా కుదరదని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి అంటున్నారని ముఖ్యమంత్రి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఉత్తర భారతం, దక్షణ భారతం అనే వివక్ష చూపడం సరికాదని ముఖ్యమంత్రి హితవు పలికారు. దక్షణ భారతమనే కాదు ప్రపంచంలోనే సమ్మక్క-సారలమ్మ జాతరకు ఒక గుర్తింపు ఉందని, వారి వీరోచిత పోరాటానికి చరిత్ర పుటల్లో స్థానం ఉన్నందున కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేయొద్దని, ప్రధానమంత్రి వచ్చి సందర్శించుకోవాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. గతేడాది ఫిబ్రవరి ఆరో తేదీన మేం ప్రారంభించిన యాత్ర విజయవంతమై ఈ రోజు అధికారంలోకి వచ్చి అధికారికంగా జాతరను నిర్వహించామన్నారు. భవిష్యత్‌లో ఇంకా సమయం ఉంటుంది కనుక ఈ ప్రాంతంలో భక్తులు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా అన్ని రకాల వసతులు కల్పిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. గుళ్లలో సంపన్నులు, ఆగర్భ శ్రీమంతులు గుళ్లకు వెళితే వజ్రాలు, వైఢూర్యాలు ఇచ్చే సంప్రదాయం ఉందని, కానీ అత్యంత పేదలు, నిరుపేదలు బాధపడుతుంటే సమ్మక్క కలలో ప్రత్యక్షమై బెల్లం ఇస్తే అదే బంగారంగా భావిస్తామని చెప్పడంతోనే ఇక్కడ బెల్లం బంగారమైందని ముఖ్యమంత్రి అన్నారు. ఇక్కడకు రాలేని భక్తులకు ఆన్‌లైన్ ద్వారా బంగారం (బెల్లం) పంపించే ఏర్పాట్లను దేవాదాయ శాఖ చేసిందని ముఖ్యమంత్రి వెల్లడించారు.

### కేసీఆర్ కుటుంబ దోపిడీ బీజేపీ ఎందుకు స్పందిచలేదు..

కాళేశ్వరం ప్రాజెక్టులో దోపిడీ, అక్రమాలు, నిర్లక్ష్యం కళ్లకు కట్టినట్లు చూపామని, కేసీఆర్ కళ్లు మూసుకొని ఫాంహౌస్‌లో ఉండడంతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కృష్ణా జలాలను తరలించుకుపోయారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. రాష్ట్రాన్ని రూ.ఏడు లక్షల కోట్ల అప్పులతో కేసీఆర్ దివాళా తీయించారని ముఖ్యమంత్రి మండిపడ్డారు. కేసీఆర్ పదేళ్లుగా దోపిడీకి పాల్పడుతుంటే పిల్లి కళ్లు మూసుకొని పాలు తాగిన చందంగా ఏనాడూ ప్రధామనంత్రి నరేంద్ర మోదీ అడ్డుకోలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మేడిగడ్డపై తాము జ్యుడిషియల్ విచారణకు అనుమతి ఇచ్చిన తర్వాత దానిని సీబీఐకి అప్పగించాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండిపడ్డారు. పదేళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ నాయకులు కేసీఆర్, కేటీఆర్ ఆ కుటుంబంపై కేసు పెట్టారా అని ఆయన ప్రశ్నించారు. సీబీఐ, ఈడీ, ఐటీ అన్నీ కేంద్రం దగ్గరే ఉన్నాఎందుకు స్పందించలేదని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. తాము ప్రతిపక్షంలో ఉండగా ఇచ్చిన నివేదికలు పట్టించుకోలేదని, ఇప్పుడు ఎందుకు సీబీఐ అంటున్నారని ఒక బీజేపీ నేతను ప్రశ్నిస్తే దానిని తమకు అప్పగిస్తే మేం కొంచె గిల్లుకోవచ్చు కదా అన్నారని ముఖ్యమంత్రి తెలిపారు. కేసీఆర్ దోపిడీలో వాటా కోసమే తప్ప దానిపై చర్యలుతీసుకోవాలనే ఆలోచన బీజేపీ నేతలకు లేదన్నారు. త్వరలోనే రిటైర్డ్ హైకోర్టు,సుప్రీంకోర్టు జడ్జిల ఆధ్వర్యంలో సాగే విచారణను బీఆర్ఎస్ నాయకలు ఎదుర్కొవాల్సి ఉంటుందని ముఖ్యమంత్రి హెచ్చరించారు.

**సామాజిక న్యాయం- పారదర్శకత**

గతంలో ప్రతి పోస్టుకు డబ్బు ఇస్తే తప్ప పోస్టులు వచ్చేవి కావనిముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తాము పారదర్శకంగా, సామాజిక న్యాయం పాటిస్తూ పోస్టింగ్‌లు ఇచ్చామని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత పోస్టింగుల్లో న్యాయం జరిగిందా లేదా అని ప్రభుత్వ ఉద్యోగులను అడగాలని ఆయన ప్రజలకు సూచించారు. గతంలో నెల చివర వరకు జీతాలు వచ్చేవి కావని, మొదటి నెల నాలుగో తేదీన, రెండో నెలలో మొదటి తారీఖు ఇవ్వడంతో ప్రభుత్వ ఉద్యోగులు ఆశ్చర్యపోతున్నారని తెలిపారు. ప్రభుత్వ పాలనను గాడిలో పెడుతున్నామని, తాను, మంత్రులు సెలవు తీసుకోకుండా పని చేస్తున్నామని, ప్రజలకు మేలు జరిగేలా పని చేస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు.

### తెలంగాణ సమాజానికి స్వేచ్ఛ ఇచ్చాం..

సచివాలయంలోకి అందరినీ అనుమతిస్తున్నామని, గతంలో జర్నలిస్టులను సచివాలయంలోకి రానివ్వలేదని, ఇప్పుడు ప్రతి ఛాంబర్‌కు వెళ్లే అవకాశం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సచివాలయానికి వెళ్లాలనుకున్న తనను, సీతక్కను గతంలో వెళ్లనివ్వలేదని ఆయన గుర్తు చేశారు. అంతా సచివాలయానికి వెళ్లే స్వేచ్ఛ ఉందని, తెలంగాణ ప్రభుత్వానికి కాంగ్రెస్ ప్రభుత్వం స్వేచ్ఛ ఇచ్చిందని ముఖ్యమంత్రి అన్నారు. సంక్షేమం, అభివృద్ధి నిరంతరం చేస్తామన్నారు. జాతర వచ్చినప్పుడే కాకుండా నిరంతరం మంత్రులు సీతక్క, కొండా సురేఖల సహాయంతో ఈ ప్రాంత అభివృద్ధిని తాను స్వయంగా పర్యవేక్షిస్తానని ముఖ్యమంత్రి తెలిపారు.

# ఖమ్మం కాంగ్రెస్ ఎంపి అభ్యర్థిగా జెట్టి కుసుమ కుమార్

-30 ఏండ్లు కాంగ్రెస్ పార్టీ విదేయుడిగా పలు పదవులలో సేవలు

-గాంధీ కుటుంబానికి అత్యంత ఆప్తుడిగా కుసుమ కుమార్‌కు గుర్తింపు

-ఖమ్మం ఎంపి సీటు కమ్మ సామాజీక వర్గానికే

-పార్లెమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ అడుగులు



ఖమ్మం/అక్షిత బ్యూరో :

తెలంగాణలో పదేళ్ల తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ లోక్‌సభ ఎన్నికల్లో సైతం తన సత్తా చాటేందుకు పావులు



కదుపుతోంది. తెలంగాణలోని 17 స్థానాల్లో కూడా కాంగ్రెస్ పార్టీ పోటీ చేస్తుందని ఇప్పటికే పార్టీ నేతలు వెల్లడించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో క్లీన్ స్వీప్ దిశగా అధికార కాంగ్రెస్ పార్టీ అడుగులు వేస్తోంది. ఎన్నికలకు ఇంకా రెండు నెలలు పైగా గడువున్నప్పటికీ ఇప్పటికే అభ్యర్థుల ఎంపికపై హస్తం పార్టీ పెద్దలు దృష్టి పెట్టారు.ఇదే సమయంలో పలువురు ఆశావహులు సైతం టికెట్ల కోసం తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయమంటూ ఇప్పటికే సర్వే రిపోర్టులు వెల్లడిస్తున్నాయి.ఈ నేపథ్యంలో ప్రతిపక్ష బీఆర్ఎస్‌కు చెందిన కీలక నేతలు ఇప్పటికే కాంగ్రెస్ కండువా కప్పుకునేందుకు సిద్ధమయ్యారు. అటు గత అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ కోసం ఆశించి భంగపడిన నేతలు సైతం లోక్‌సభకు పోటీ చేయాలని ఆరాటపడుతున్నారు. కీలకమైన స్థానాల్లో తమదే టికెట్ అని కూడా ప్రచారం చేసుకుంటున్నారు.తెలంగాణలో కొన్ని నియోజకవర్గాలపై పొరుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ ప్రభావం ఉంటుందనేది వాస్తవం. ప్రధానంగా సరిహద్దు జిల్లాలైన నల్గొండ ఖమ్మం పార్లమెంట్ స్థానాల్లో ఈ ప్రభావం అధికంగా ఉంటుంది. ఆయా నియోజకవర్గాల్లో ఉంటున్న సామాజిక వర్గాలు సైతం ఎన్నికల్లో గెలుపు ఓటములను ప్రభావితం చేస్తాయి.ముఖ్యంగా నల్గొండ జిల్లాలో రెడ్డి సామాజిక వర్గం నేతలు ప్రభావం చూపుతుండగా ఖమ్మం జిల్లాలో మాత్రం కమ్మ సామాజిక వర్గానిదే పై చెయ్యి. ఖమ్మం జిల్లాలో కీలకమైన నేతలుగా గుర్తింపు తెచ్చుకున్న ప్రస్తుత మంత్రులు భట్టి విక్రమార్క తుమ్మల నాగేశ్వర రావు పొంగులేటి శ్రీనివాసరెడ్డి సైతం గత ఎన్నికల్లో ఇదే విషయాన్ని పసి గట్టారు. అందుకు అనుగుణంగానే పావులు కదపడంతో కేవలం భద్రాచలం మినహా జిల్లాలోని అన్ని స్థానాలు కూడా కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంది.ఈ నేపథ్యంలో రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎవరనే విషయంపై ప్రస్తుతం విస్తృత చర్చ నడుస్తోంది.తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసేందుకు ఆశావహుల జాబితా భారీగానే ఉంది. అయితే కీలక నియోజకవర్గాల్లో పోటీ చేసే అభ్యర్థులను ఇప్పటికే అధిష్ఠానం ఖరారు చేసినట్లు సమాచారం. ప్రధానంగా నల్గొండ మహబూబ్‌నగర్ మల్కాజ్‌గిరి వంటి కీలక పార్లమెంట్ స్థానాలను రెడ్డి సామాజిక వర్గానికి కేటాయించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అటు ఖమ్మం పార్లమెంట్ స్థానం నుంచి సైతం రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నేతనే బరిలోకి దింపాలని పొంగులేటి శ్రీనివాసరెడ్డితో పాటు ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సైతం అధిష్ఠానాన్ని కోరుతున్నట్లు తెలుస్తోంది. అయితే ఏపీలో తెలుగుదేశం బీజేపీ మధ్య పొత్తు దాదాపు ఖరారైంది. అసెంబ్లీ ఎన్నికలతో పాటు పార్లమెంట్ ఎన్నికల్లో సైతం ఈ పొత్తు కొనసాగుతుందని ఇప్పటికే రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి లోపాయకారిగా మద్దతు ఇచ్చిన టీడీపీ ఆ ఎన్నికల్లో బీజేపీ జనసేన కూటమికి కాస్త దూరంగా ఉంది. కానీ లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణలో మాత్రం బీజేపీ అభ్యర్థులకు తప్పనిసరిగా మద్దతు ఇవ్వాల్సి వస్తుంది. అదే జరిగితే కమ్మ సామాజిక వర్గానికి చెందిన ఓటు బ్యాంకు టీడీపీ బీజేపీ కూటమి వైపు మళ్లే అవకాశం ఉందనేది వాస్తవం. అదే జరిగితే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఇబ్బందులు తప్పవనే మాట బలంగా వినిపిస్తోంది. పూర్తిగా రెడ్డి సామాజిక వర్గానికే టికెట్లు కేటాయిస్తే తమకు అన్యాయం జరిగిందనే భావన కమ్మ సామాజిక వర్గానికి వస్తుందని కూడా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.ఇదే సమయంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సైతం ఏపీ తెలంగాణ సరిహద్దు నియోజకవర్గాల్లో ఒకటి కమ్మ సామాజిక వర్గానికి కేటాయించాలని భావిస్తున్నారు.

## 30 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీకీ సేవలందిస్తున్న కుసుమ కుమార్

ఖమ్మం జిల్లాకు చెందిన సీనియర్ నేత గతంలో పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పని చేసిన జెట్టి కుసుమ కుమార్ పేరును ఖమ్మం పార్లమెంట్ స్థానం కోసం పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. దాదాపు 30 ఏళ్లుగా రాజకీయాల్లో కొనసాగుతున్న కుసుమ కుమార్ జిల్లాలో అన్ని వర్గాల నేతలతో సత్సంబంధాలున్నాయి.అదే సమయంలో జాతీయ స్థాయిలో చక్రం తిప్పగల నేతగా గుర్తింపు తెచ్చుకున్నారు. రాహుల్ గాంధీ సోనియా గాంధీలతో నేరుగా మాట్లాడగలిగే నేతల్లో కుసుమ కుమార్ ఒకరు. అసెంబ్లీ ఎన్నికల్లో ఖమ్మం పార్లమెంట్ పరిధిలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలవడానికి కుసుమ కుమార్ తన వంతు కృషి చేశారు.వాస్తవానికి ఖమ్మం పార్లమెంట్ స్థానం నుంచి ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సతీమణి పేరుతో పాటు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచించిన వ్యక్తి పేరు కూడా వినిపిస్తోంది. అయితే అసెంబ్లీ ఎన్నికల్లో పొంగులేటి భట్టి సూచించిన వ్యక్తులకే టికెట్లు కేటాయించారు. అలాగే పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ ఇద్దరు నేతలకు కూడా కీలక పదవులు వచ్చాయి. ఇక లోక్‌సభ ఎన్నికల్లో సైతం వీరికే ప్రాధాన్యత ఇస్తే తప్పని సరిగా ఒక వర్గం నేతలు పార్టీకి దూరమయ్యే అవకాశం ఉందనేది అగ్రనేతల మాట.ఈ నేపథ్యంలోనే కమ్మ సామాజిక వర్గానికి చెందిన జెట్టి కుసుమ కుమార్ పేరు తెరపైకి వచ్చింది. దాదాపు నాలుగు తరాలుగా కాంగ్రెస్ పార్టీకి వీర విధేయులుగా జెట్టి కుటుంబం పని చేస్తోంది. గాంధీ కుటుంబానికి అత్యంత ఆప్తుడిగా కుసుమ కుమార్‌కు గుర్తింపు ఉంది. పార్టీలో కీలకమైన పదవులు నిర్వహించారు కూడా ఎన్ యస్ యుఐ యూత్ కాంగ్రెస్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పార్టీ ప్రధాన కార్యదర్శిగా తెలంగాణ పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు నిర్వహించారు. అలాగే పలు రాష్ట్రాల్లో ఏఐసీసీ ఎన్నికల పరిశీలకుడిగా పార్టీ సూచించిన బాధ్యతలను విజయవంతంగా నిర్వహించారు కూడా. విద్యార్థి దశ నుంచి పార్టీలో కీలకంగా వ్యవహరిస్తున్న కుసుమ కుమార్ వైపు ప్రస్తుతం అధిష్ఠానం మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. నల్గొండ, మహబూబ్‌నగర్, మల్కాజ్‌గిరి స్థానాలను రెడ్డి సామాజిక వర్గానికి కేటాయించి ఖమ్మం పార్లమెంట్ స్థానాన్ని కమ్మ సామాజిక వర్గానికి చెందిన జెట్టి కుసుమ కుమార్‌కు కేటాయిస్తే అన్ని వర్గాలకు సమన్యాయం జరిగినట్లుగా ఉంటుందని ఇప్పటికే పార్టీ పెద్దలు భావిస్తున్నారు. ఇదే విషయాన్ని ఇటీవల ఢిల్లీ పర్యటనలో సైతం పార్టీ పెద్దల దృష్టికి సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా తీసుకెళ్లినట్లు సమాచారం.

# నాంపల్లి గాంధీజీ విద్యాసంస్థలో మూడో వార్షికోత్సవ సంబరాలు

– ముఖ్య అతిథులుగా హాజరుకానున్న

– ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దంపతులు

నాంపల్లి, అక్షిత న్యూస్:



మండల కేంద్రంలో స్థానిక గాంధీజీ విద్యాసంస్థల 3వ వార్షికోత్సవ సంబరాలను శనివారం నాడు ఘనంగా నిర్వహించనున్నట్లు గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దంపతులు ముఖ్య అతిథులుగా హాజరు కానున్నట్లు తెలిపారు. అదే విధంగా జబర్దస్త్ కామెడీ నటులు గడ్డం నవీన్ రాజమౌళి పటాస్ ప్రవీణ్ లు వస్తున్నారని జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి స్థానిక ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు హాజరవుతున్నారని అన్నారు. 3 వ వార్షికోత్సవ వేడుకలలో పాఠశాల విద్యార్థులు అద్భుతమైన నాట్య విన్యాసాలను ప్రదర్శించనున్నారని కావున విద్యార్థుల తల్లిదండ్రులు ప్రజలు స్థానికులందరూ అధిక సంఖ్యలో ఇట్టి కార్యక్రమానికి హాజరు కావాలని ఆయన కోరారు.

# ఈ నెల 25న ఆదివారం పేటలో ఉచిత కంటి వైద్య శిబిరం

– హైద్రాబాద్ మెడివిజన్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహణ

– ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు, జర్నలిస్టుల కుటుంబ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలి

సూర్యాపేట/ అక్షిత ప్రతినిధి:

హైదరాబాద్ కు చెందిన ప్రముఖ కంటి ఆసుపత్రి మెడివిజన్ ఆధ్వర్యంలో రేపు ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని రిటైర్డ్ పెన్షనర్స్ కార్యాలయంలో నిర్వహించే ఉచిత కంటి వైద్య శిబిరాన్ని విజయవంతం చేయాలని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు దండ శ్యాంసుందర్ రెడ్డి, కార్యదర్శి సుదగాని నాగేశ్వర్ రావులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించే ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహించి ఆపరేషన్ అవసరమైన వారిని హైదరాబాద్కు ఆసుపత్రి వాహనాల్లో ఉచిత ప్రయాణ సౌకర్యంతో తీసుకెళ్లి ఆపరేషాన్ చేయనున్నట్లు తెలిపారు. క్యాంపుకు హాజరయ్యే ప్రతి ఒక్కరు తమ ఆరోగ్యశ్రీ, హెల్త్ కార్డులను వెంట తీసుకొని రావాల్సిందిగా సూచించారు. ప్రభుత్వ ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు, జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ కంటి చూపు సమస్యలను దూరం చేసుకోవాలని కోరారు. వివరాలకు ఖలీల్ అహ్మద్ సెల్ 9177999566కు సంప్రందించలన్నారు.

# జర్నలిస్టు శంకర్ పై దాడి హేయమైన చర్య

గరిడేపల్లి అక్షిత న్యూస్



ప్రజల పక్షాన పోరాడుతున్న సీనియర్ జర్నలిస్టు శంకర్ పై దాడి హేయమైన చర్య అని అట్టి దాడిని ఖండిస్తున్నాం అని అణగారిన కులాల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు రామ్ సైదులు ఖండిస్తున్నట్టు గరిడేపల్లి మండల కేంద్రంలో శుక్రవారం రోజు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రజల పక్షాన నిలబడి అట్టి అన్యాయాన్ని ప్రశ్నినిస్తూ నిజాలను నిర్భయంగా చెప్పుతుంటే జీర్ణించుకోలేక భౌతిక దాడికి పాల్పడ్డడం పాశవిక చర్య అని ఆయన అన్నారు. జర్నలిస్టుల పై దాడి చేయడం అంటే ప్రజాస్వామ్య వ్యవస్థపై దాడి చేయడమే అని ఆయన అన్నారు. జర్నలిస్టు శంకర్ పై దాడికి పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని అందుకు కారకులు అయిన దుండగులను పట్టుకొని శిక్షించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని మీడియా ప్రజాస్వామిక వాదులు, ప్రజలు, జర్నలిస్టు శంకర్ పై దాడిని ఖండిస్తూ ప్రజాస్వామ్య%శీ%లో నాలుగో స్తంభం అయిన మీడియా ని కాపాడాలని అణగారిన కులాల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు రామ్ సైదులు కోరారు.

# విద్యార్థులే..ఉపాధ్యాయులైన వేళ..

అందోలు,అక్షిత ప్రతినిధి:

అందోలు మండలంలోని పోసానిపేట ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు స్వయంపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా, అధికారులుగా తమ అనుభవాలను పంచుకున్నారు. బోధనోపకరణాలు, స్వయం అభ్యాసన సామాగ్రితో చక్కగా తరగతులను నిర్వహించారు. హెచ్ ఎం అనసూయ మాట్లాడుతూ విద్యార్థులు స్వయంపరిపాలన దినోత్సవం తక్కువ సమయంలో చాలా చక్కగా క్రమశిక్షణతో అద్భుతంగా నిర్వహించారని విద్యార్థులను అభినందించారు.భవిష్యత్‌లో నాయకత్వ లక్షణలు పెంచుకోవడానికి, క్రమశిక్షణతో మెలుగడానికి విద్యార్థులకు ఇటువంటి కార్యక్రమాలు ఉపయోగపడుతాయన్నారు. విద్యార్థులు గురువులు బోధిస్తున్న విషయాల పట్ల శ్రద్ధ వహించి కష్టపడి చదువుకొని పాఠశాలకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచిపేరు తీసుకురావాలన్నారు.స్వయం పరిపాలనలో విద్యార్థులు డిఈఓగా సిహెచ్.రూప, ఎంఈఓగా ఎం.తేజశ్రీ, హెచ్ఎంగా ఎం.ప్రతిక,వి.శ్రీజశ్రీ,వి.సంతోష్, సిహెచ్.భువనేశ్వరీ, ఓజీరా,కీర్తన, దీక్షత, దీపక, షిరీష, జీవన, కిరణ్మయి, అర్పిత, యశ్వంత్, విశాల్, మోక్షజ, విశాల్, విజయ్, భానుప్రసాద్, యశ్వంత్‌లు ఉపాధ్యాయులుగా, అటెండర్‌గా జి.శ్రీచరణ్ వ్యవహరించి తమ తమ పాత్రలను చక్కగా పోషించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నవీన్ కుమార్, సునీతలు పాల్గొన్నారు.



# జనగామ నూతన కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్....

బదిలీ అయిన కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య....

జనగామ, అక్షిత ప్రతినిధి:

తెలంగాణలో పలువురు ఐఏఎస్ ల బదిలీలు.. సిద్ధిపేట కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ బదిలీ.. నీటి పారుదల శాఖ



ప్రత్యేక కార్యదర్శిగా ప్రశాంత్ జీవన్ పాటిల్.. జనగామ జిల్లా కలెక్టర్ గా షేక్ రిజ్వాన్ బాషా.. సిద్దిపేట జిల్లా కలెక్టర్ గా మిక్కిలినేని మనుచౌదరి.. జీఏడీకి రిపోర్ట్ చేయాలని జనగామ కలెక్టర్ శివలింగయ్యకు ఆదేశం.. దేవాదాయశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీగా శైలజా రామయ్యర్...

# మరణించిన గురుకుల పాఠశాల విద్యార్థుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి..

గురుకుల విద్యార్థుల మరణాలపై సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరపాలి..

రాష్ట్ర షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎన్.శ్రీధర్ కి వినతిపత్రం అందజేత..

కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తప్పెట్ల స్కైలాబ్ బాబు...

సూర్యాపేట /అక్షిత ప్రతినిధి:

సూర్యాపేట జిల్లా ఇమాంపేట గురుకుల పాఠశాలలో చదువుతూ మరణించిన విద్యార్థుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని, విద్యార్థులు మరణాలపై సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపించాలని కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి తప్పెట్ల స్కైలాబ్ బాబు డిమాండ్ చేశారు.శుక్రవారం హైదరాబాద్ లోని బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఎస్సి




కులాల అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి ఎన్.శ్రీధర్ కు కెవిపిఎస్ అధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో ఇద్దరు విద్యార్థుల మృతికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు.ఆ విద్యార్థుల కుటుంబాలను ఆదుకొవల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని అన్నారు. పేద కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.వైష్ణవి,అస్మిథ ల కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని,25 లక్షల రూపాయల ఎక్స్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు.ప్రతి కుటుంబానికి డబుల్ బెడ్ రూం ఇల్లు లేదా ఐధు ఎకరాల భూమి ఇవ్వాలన్నరు.సంక్షేమ హాస్టల్లో విద్యార్థుల జీవితాలకు భరోసా కల్పించే విధంగా ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలన్నారు. హాస్టల్లో మౌలిక సదుపాయాలు కల్పించి సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.గురుకుల పాఠశాలలో విద్యార్థులకు మానసిక వైద్య నిపుణుల చేత కౌన్సిలింగ్ చేపట్టాలన్నారు.విద్యార్థులకు మానసిక ఉల్లాసాన్ని కలిగించే విధంగా ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వాలని,విధ్యర్థులను మానసిక ఒత్తిడి నుండి దూరం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కోట గోపి,కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు బాలపీరు,వైష్ణవి తల్లిదండ్రులు దగ్గుపాటి వెంకన్న, భాగ్యమ్మ హస్మిథ తల్లి ఇరుగు జ్యోతీ టి ఎస్ ఎంర్పిపిఎస్ జిల్లా నాయకులు పాలడుగు పరుశరాములు, నాయకులు సొమపంగు నర్సయ్య,క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com People's voice అక్షిత జాతీయ దినపత్రిక AKSHITHA NATIONAL DAILY

సంపాదకీయం...

# లెనిన్ బాటలో అధ్యయనంతో రెడ్ బుక్ డే




శాస్త్రీయ కమ్యూనిజం ఊహాత్మకమైంది కాదని, ఎవరి బుర్ర లోనో పుట్టిన ఊహ కాదనీ, మానవ జ్ఞానం అన్ని పార్శ్వాలకూ చెందిన కచ్చితమైన శాస్త్రీయ వాస్తవాల మీద ఆధారపడి రూపొందిన సమగ్ర దృక్పథం అని నొక్కి చెప్పాడు. మానవ జాతి జ్ఞానాగార ఖజానాలన్నిటి నుంచి నీ ఆలోచనాశక్తిని పరిపుష్టం చేసుకుంటేనే నీవు కమ్యూనిస్టువు కాగలవని స్పష్టం చేశాడు. చదవడం అంటే ఊరికే చదవడం కాదు. కేవలం అక్షరాస్యుడు కావడం కమ్యూనిస్టుకు చాలదన్నాడు లెనిన్. ఊరికే విజ్ఞాన శాస్త్రాలు పోగేసుకుని చదివేయడం సరిపోదు. కృషి లేకుండా పోరాటం లేకుండా కమ్యూనిజం గురించిన పుస్తకాల జ్ఞానం అంటూ వుండదన్నాడు. ఆ విధంగానే బోల్షివిక్ విప్లవం సాధించాడు. ఇది ఆయన శత వర్ధంతి సందర్భం. ఈ సారి ఎంపిక చేసిన పుస్తకం కూడా లెనిన్ జీవిత చరిత్రకు సంబంధించినది కావడం విశేషం. ఫిబ్రవరి 21. రెడ్ బుక్స్ డే. ప్రపంచీకరణ ప్రవేశపెట్టిన వాలంటైన్స్ డే తర్వాత వారం రోజులకే వస్తుంటుంది. ఇందులో గొప్ప విశేషం వుంది. మహత్తరమైన మానవ ప్రేమ సందేశాన్ని మార్కెట్‌తో ముడిపెట్టే మాయాజాలం అదైతే సమాజాన్ని సమూలంగా మార్చే విజ్ఞాన ప్రస్థానం ఇది. రెడ్ బుక్స్ డే అని గూగుల్‌లో కొడితే చాలా పేజీలు, వీడియోలు దర్శనమిస్తున్నాయి. విజ్ఞానం అనేది జీవన పోరాటంలోనూ రాజకీయ రంగంలోనూ ఒక సాధనం ఒక ఆయుధం. యథాతథ స్థితిని కొనసాగించాలని తమ పాలనను శాశ్వతం చేసుకుని సంపన్న వర్గాల పంట పండించాలని కోరుకునే వారు ప్రజల చైతన్యం పెంచాలనుకోరు. మరింత వెనక్కు వెనక్కు తీసుకుపోవాలని చూస్తారు. ప్రగతిశీల భావజాలంపై దాడి జరుపుతారు. హిట్లర్ కూడా మైన్ కాంఫ్ రాశాడు. ఏ రాజ్యానికైనా కావలసిన చదువు ఒకటుంటుంది. బొత్తిగా నచ్చని చదువు మరొకటి. సైద్ధాంతికంగా ప్రత్యర్థులను ఢకొనేడం, అందుకు అవసరమైన సాహిత్యం ప్రచురించడం, ఆ అవగాహనతో ప్రజలను కదిలించి పోరాడటం ఒక త్రిముఖ కర్తవ్యం. కమ్యూనిస్టులు మాత్రమే ఈ పని చేస్తారు. విధేయత, ఆర్భాటం వంటి వాటిపై ఆధారపడిన పాలక పార్టీల విధానానికి భిన్నంగా సిద్ధాంతం, అధ్యయనం, విమర్శ, ప్రజా చైతన్యం, ప్రతిఘటనపై ఆధారపడి విప్లవ సాధన వరకూ గమనం సాగించే ప్రజాపక్షం వారిది. వాస్తవానికి మార్క్స్, ఏంగెల్స్ లనే కమ్యూనిజానికి లేట్ కమర్స్ అంటాడు ప్రసిద్ధ చరిత్రకారుడు ఎరిక్ హాబ్స్‌వామ్. ఈ సూత్రాలన్నీ అప్పటికే వివిధ రూపాల్లో వున్నాయి. కమ్యూనిజం అనే పదం కూడా వుంది. దాని లోతుపాతులు అధ్యయనం చేసి అసలు సంగతి సమాజాన్ని మార్చడం అనీ అందుకు శాస్త్రీయ సిద్ధాంతం అవసరమనీ గుర్తించి కమ్యూనిస్టు ప్రణాళికతో శంఖారావం చేశారు. అహరహం బ్రిటిష్ మ్యూజియంలో అధ్యయనం చేసి అమూల్య సిద్ధాంత సంపద సృజించిన మార్క్స్ కోసం వారు గొప్ప స్మారక చిహ్నం ఏర్పాటు చేశారు. ఆయనతోపాటు ఏంగెల్సు, తర్వాత లెనిన్ ఈ సిద్ధాంతాన్ని సుసంపన్నం చేసే క్రమంలో ఎన్నో గొప్ప పాఠాలు అందించారు. వాటిని జయప్రదంగా అమలు చేయడం ద్వారా నిజంగా మరో ప్రపంచం ఏర్పడింది. మానవాళి విముక్తికి మార్గం తెలిసింది. ఆ కర్తవ్య సాధనలో అందరికన్నా ముందు విజయం సాధించి తొలి సమసమాజాన్ని స్థాపించిన లెనిన్ ఉద్యమ నిర్మాణాన్ని గురించి చెబుతూ విప్లవ సిద్ధాంతాన్ని సృజనాత్మకంగా అధ్యయనం చేయాలని అన్వయించాలనీ పిలుపునిచ్చారు. శాస్త్రీయ కమ్యూనిజం ఊహాత్మకమైంది కాదని, ఎవరి బుర్ర లోనో పుట్టిన ఊహ కాదనీ, మానవ జ్ఞానం అన్ని పార్శ్వాలకూ చెందిన కచ్చితమైన శాస్త్రీయ వాస్తవాల మీద ఆధారపడి రూపొందిన సమగ్ర దృక్పథం అని నొక్కి చెప్పాడు. మానవ జాతి జ్ఞానాగార ఖజానాలన్నిటి నుంచి నీ ఆలోచనాశక్తిని పరిపుష్టం చేసుకుంటేనే నీవు కమ్యూనిస్టువు కాగలవని స్పష్టం చేశాడు. చదవడం అంటే ఊరికే చదవడం కాదు. కేవలం అక్షరాస్యుడు కావడం కమ్యూనిస్టుకు చాలదన్నాడు లెనిన్. ఊరికే విజ్ఞాన శాస్త్రాలు పోగేసుకుని చదివేయడం సరిపోదు. కృషి లేకుండా పోరాటం లేకుండా కమ్యూనిజం గురించిన పుస్తకాల జ్ఞానం అంటూ వుండదన్నాడు. ఆ విధంగానే బోల్షివిక్ విప్లవం సాధించాడు. ఇది ఆయన శత వర్ధంతి సందర్భం. ఈ సారి ఎంపిక చేసిన పుస్తకం కూడా లెనిన్ జీవిత చరిత్రకు సంబంధించినది కావడం విశేషం.

### ప్రతికూల భావజాలం ఓ సవాలు

మార్క్స్, ఏంగెల్స్‌లు మౌలిక సిద్ధాంత సూత్రాలు అందించారే గాని పిల్లలకు గైడ్ రాసిపెట్టినట్టు చేయలేదు. నిర్దిష్ట పరిస్థితులను బట్టి నిర్ణయం తీసుకో వాలన్న ఉద్దేశంతోనే వారు కొన్ని ఖాళీలు అట్టిపెట్టారు. ముందు వారు రాసింది చదివి తర్వాత మన పరిస్థితులను మధించి ఆ సూత్రాల అన్వయం, బాధ్యత మన పైనే వుంటుంది. ఎవరూ పుట్టుకతో చదువరులు కాదు. వందల పుస్తకాలు చదివేవారు కూడా సమకాలీన సమాజ పరిస్థితుల సారం చెప్పే విషయాలు చదువుతున్నారా అనేది ప్రశ్న. ఎవరో ఎందుకు? మహా నాయకుడు సుందరయ్య కూడా దేశబంధు చిత్తరంజన్ దాసు మరణించినప్పుడు ఆయనెవరని ప్రశ్న వేసి స్నేహితుడు మందలించాకే మారిపోయారు. అంతకు ముందూ ఆయన పుస్తకాలు విపరీతంగా చదివేవారు. కాని ఏది చదవాలి ఎలా చదవాలన్నది అప్పుడు తెలుసుకున్నారు. సుందరయ్య మద్రాసులో మొదట హెచ్.డి రాజా తెచ్చి ఇచ్చిన 'కమ్యూనిస్టు ప్రణాళిక'తోనే సిద్ధాంత గ్రంథాల అధ్యయనం మొదలెట్టారు. కమ్యూనిస్టు ఉద్యమం నిర్మాణంలో ఇంగ్లీషు పుస్తకాల అనువాదం అందుబాటు ఒక తొలి కర్తవ్యంగా తీసుకున్నారు. అప్పటికి తీవ్ర నిషేధం వున్నా విదేశాల నుంచి పుస్తకాలు రావడం దుస్సాధ్యమైనా ఎంతో పెనుగులాడుతూ నాటి బృందం అనువాదాలు తీసుకొచ్చింది. తెలుగునాట ప్రజాశక్తి తర్వాత విశాలాంధ్ర ప్రచురణాల యాలు అలాగే నెలకొన్నాయి. అవంతీ, ఆదర్శ గ్రంథమండలి వంటివి కూడా అలాంటి సేవలే చేశాయి.. అప్పటితో పోలిస్తే ఇప్పుడు పుస్తకాల అందుబాటు పెరిగింది. కంప్యూటర్ల దెబ్బకు ముద్రణ కొంత తగ్గు ముఖం పట్టినా వివిధ రూపాలలో సమాచారం ప్రవహిస్తున్నది. అదే సమయంలో కమ్యూనిస్టు సూత్రాలకు సంబంధిం చిన ప్రతి ఒక్క పుస్తకానికి పది వ్యతిరేక ప్రచురణలు కూడా వుండొచ్చు.

## బిర్లా ఓపస్ రూ.10వేల కోట్ల ఆదాయ లక్ష్యం




**హైదరాబాద్ :**

ఆదిత్య బిర్లా గ్రూప్ తమ కొత్త డెకరేటివ్ పెయింట్స్ బ్రాండ్ "బిర్లా ఓపస్" సేవలను ప్రారంభించినట్లు ఆ సంస్థ ఛైర్మన్ కుమార్ మంగళం బిర్లా తెలిపారు. దీంతో వచ్చే మూడేళ్లలో రూ.10,000 కోట్ల ఆదాయాన్ని సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. బిర్లా ఓపస్ వ్యాపారాన్ని గ్రూప్ ఫ్లాగ్‌షిప్ కంపెనీ గ్రాసిమ్ ఇండిస్ట్రీస్ లిమిటెడ్ చూస్తుందని తెలిపారు. వచ్చే మార్చి మధ్య నుండి పంజాబ్, హర్యానా, తమిళనాడులో బిర్లా ఓపస్ ఉత్పత్తులు అందుబాటులోకి వస్తాయని.. జులై నాటికి భారతదేశంలోని ప్రతి లక్ష జనాభా కలిగిన పట్టణాలకు విస్తరించనున్నామన్నారు.

## నథింగ్ బ్రాండ్ అంబాసిడర్‌గా రన్వీర్ సింగ్

**న్యూఢిల్లీ :**

లండన్ అధారిత టెక్ బ్రాండ్ నథింగ్ భారత్‌లో తమ బ్రాండ్ అంబాసీడర్‌గా బాలీవుడ్ నటుడు రన్వీర్



సింగ్‌ను నియమించుకున్నట్లు తెలిపింది. రన్వీర్ నథింగ్ స్మార్ట్ ఫోన్స్‌లో కీలకమైన పాత్ర పోషిస్తారని పేర్కొంది. నథింగ్ ఫోన్స్ కోసం డిజిటల్, ప్రింట్, టివిసి క్యాంపెయిన్లలో కనిపించనున్నారని తెలిపింది. భారత్‌లో తాము రోజురోజుకు విస్తరిస్తున్నామని నథింగ్ కో-ఫౌండర్ అకిస్ ఎవాంజిలిడిస్ తెలిపారు.

# బైజూస్ రవీంద్రన్‌కు భారీ షాక్

## దేశాన్ని వీడకుండా లుక్‌ఔట్ నోటీసులు ఫెమా ఉల్లంఘనలపై ఇడి తీవ్ర చర్యలు

**న్యూఢిల్లీ :**

ఎడ్‌టెక్ స్టార్టప్ బైజూస్‌ను ఏర్పాటు చేసి కరోనా కాలంలో అత్యంత గుర్తింపు పొందిన ఆ సంస్థ వ్యవస్థాపకుడు బైజూ రవీంద్రన్ పరిస్థితి తారుమారైంది. విదేశీ మారకం ద్రవ్యం చట్టం (ఫెమా) నిబంధనలు ఉల్లఘించిన ఆరోపణల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తీవ్ర చర్యలకు దిగింది. విదేశీ ప్రయాణాలపై నిషేధం విధిస్తూ రవీంద్రన్‌కు లుక్‌ఔట్ నోటీసులు జారీ చేసింది. గత ఏడాది బెంగళూరులో రెండు కార్యాలయాలతో పాటు ఆయన నివాసంలో ఇడి సోదాలు జరిపింది. దాదాపు రూ.9,362 కోట్ల లావాదేవీల విషయంలో ఫెమా నిబంధనలు ఉల్లంఘించినట్లు ఆరోపణలున్నాయి. ఇప్పటికే రవీంద్రన్‌పై ఆన్ ఇంటిమేషన్ లుకౌట్ సర్క్యులర్ అమల్లో ఉంది. విదేశాలకు వెళ్లినప్పుడు ఇమ్మిగ్రేషన్ అధికారులు ఇడికి ముందుగానే సమాచారం అందజేయాల్సి ఉంటుంది. తాజాగా పూర్తిస్థాయి లుకౌట్ సర్క్యులర్ జారీ అవడంతో ఇకపై దేశం విడిచి వెళ్లడానికి ఆస్కారం ఉండదు. ఇప్పటికే తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న బైజూస్‌కు తాజా ఇడి చర్యలు మరింత ప్రతికూలతను పెంచనున్నాయి. నగదు లభ్యత సమస్యలతో ఉద్యోగులకు జీతాలు చెల్లించలేని పరిస్థితికి దిగజారింది. ఏడాది క్రితం బైజూస్ విలువ రూ.1.80 లక్షల కోట్లుగా ఉండగా.. ప్రస్తుతం ఇది రూ.16,500 కోట్లకు పడిపోయింది. మరోవైపు రవీంద్రన్‌ను తొలగించడానికి కొందరు ఇన్వెస్టర్లు అసాధారణ స్థాయి బోర్డు సమావేశం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. కొత్త బోర్డు ఏర్పాటు కోసం ఈ నెల 23న ఈ బోర్డు సమావేశం కావాల్సి ఉంది. దీన్ని సవాల్ చేస్తూ కర్ణాటక హైకోర్టులో బైజూస్ పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై బుధవారం విచారణ జరిపిన న్యాయస్థానం బోర్డు సమావేశానికి అనుమతించింది. అయితే.. తదుపరి విచారణ వరకు బోర్డు నిర్ణయాలను అమలు చేయొద్దని ఆదేశాలు జారీ చేసింది. ఇడి తాజా లుక్‌ఔట్ నోటీసుల పరిణామంతో బోర్డులో రవీంద్రన్‌కు మరింత ప్రతికూలత ఎదురుకానుంది.




## భారత్ 10 ట్రిలియన్ డాలర్లకు చేరొచ్చు : డబ్ల్యుఇఎఫ్

WORLD ECONOMIC FORUM

**న్యూఢిల్లీ :**

వచ్చే కొన్నేళ్లలో భారత ఆర్థిక వ్యవస్థ ఏకంగా 10 ట్రిలియన్ డాలర్లకు చేరవచ్చని ప్రపంచ ఆర్థిక ఫోరం (డబ్ల్యుఇఎఫ్) అధ్యక్షుడు బోర్గె బ్రెండే అంచనా వేశారు. త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారొచ్చని పేర్కొన్నారు. భారత్‌కు విస్తృత అవకాశాలు, ఆశావాహ పరిస్థితులు ఉన్నాయన్నారు. వచ్చే కొన్నేళ్ల పాటు 7 శాతం వృద్ధిని నమోదు చేయనుందని అంచనా వేశారు. దావోస్‌లో జరిగే డబ్ల్యుఇఎఫ్ సమావేశాలకు ప్రధాని మోడీకి ఎప్పటికీ అహ్వానం ఉంటుందన్నారు. డిజిటల్ రంగంలో భారత్ రాణిస్తోందన్నారు. చాలా భౌగోళిక రాజకీయ ఉద్రిక్తల ప్రభావం నుంచి భారత్ దూరంగా ఉండగలిగిందన్నారు. ఇండియా ప్రస్తుతం మూడు ట్రిలియన్ డాలర్లతో ఐదో స్థానంలో ఉంది.

## గృహ రుణాల్లో పటిష్ట వృద్ధి హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ వెల్లడి

**ముంబయి :**

ప్రయివేటు రంగ దిగ్గజం హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ గృహ రుణాల జారీలో మెరుగైన వృద్ధిని కనబర్చుతున్నట్లు తెలిపింది. హెచ్‌డిఎఫ్‌సి విలీనం తర్వాత మరింత పటిష్ట పెరుగుదల చోటు చేసుకుందని





పేర్కొంది. 2023 డిసెంబర్‌తో ముగిసిన చివరి రెండు త్రైమాసికాల్లో రెండంకెల వృద్ధి నమోదు చేసినట్లు పేర్కొంది. రెండు సంస్థల విలీనం తర్వాత గృహ రుణాల మార్కెట్‌లో 18 శాతం నుంచి 20 శాతం వాటాకు పెరిగినట్లు తెలిపింది. 2050 నాటికి దేశంలో 90 కోట్ల నివాసాల అవసరం ఉండొచ్చని అంచనా వేసింది. గృహ రుణాలకు డిమాండ్ పెరుగుతుందని పేర్కొంది.

# చికిత్సలో ఎలాంటి తప్పు జరగలేదు

శాస్త్రీయ అవగాహన లేకుండా
తప్పుడు ప్రచారం తగదు
డాక్టర్ రవీందర్ రెడ్డి






**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

శాస్త్రీయ అవగాహన లేకుండా తమ ఆసుపత్రి పై తప్పుడు ప్రచారం చేయడం తగదని, రోగులకు చికిత్స అందించడం లో తాము ఎలాంటి తప్పు చేయలేదని, నిరూపిస్తే ఏ శిక్షకైనా సిద్ధంగా ఉన్నామని నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని రివర్ హాస్పిటల్ ఎం.డి.డాక్టర్ రవీందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానికంగా విలేకరులతో మాట్లాడుతూ దాదాపు 8 నెలల క్రితం చావు బతుకుల మధ్య గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ మిర్యాలగూడ మండలం అవంతి పురానికి చెందిన ప్రవీణ్ కుమార్ అనే వ్యక్తి జాయిన్ అయ్యాడని, అతనికి గుండెలోని హెూల్స్ మూసుకుపోవడంతో రెండు సెట్టింగ్స్ లో నాలుగు స్టంట్ లు వేశామని, ఎల్ఓడి రక్తనాళం లో రెఫ్యూజ్ డిసీజ్ ద్వారా పూర్తిగా చెడిపోవడంతో అక్కడ స్టంట్ వేయటం కుదరలేదని, అయిన రోగి ప్రాణాలు కాపాడేందుకు అత్యంత ఖర్చుతో కూడిన ఐవస్ మిషన్ ద్వారా ట్రీట్మెంట్ అందించామని వివరించారు. నెలరోజుల తర్వాత మరొకసారి ఆస్పత్రికి వచ్చినప్పుడు పోబా ట్రీట్మెంట్ ఉచితంగా చేసి పంపించామని కాగా 8 నెలల తర్వాత స్టంట్లు వెయ్యకుండానే తమ వద్ద డబ్బులు గుంజారంటూ నిరాధారణమైన ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ట్రీట్మెంట్ కు సంబంధించిన రికార్డెడ్ సిడి తమ వద్ద ఉందని, ప్రపంచంలోని ఏ కార్డియాలాజిస్ట్ ద్వారా ఆయినా పరిశీలించుకోవచ్చని తెలిపారు. చికిత్సలో తమ వద్ద ఎలాంటి తప్పు జరగలేదని ఎక్కడైనా నిరూపించేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. ఎలాంటి శాస్త్రీయ అవగాహన లేకుండా ఏదో ఆశించి తమ ఆసుపత్రిపై బురద చల్లేందుకు కొంతమందితో కలిసి మీడియాలో తప్పుడు ప్రచారం చేయడం తగదన్నారు. మెరుగైన వైద్య సేవలు, అత్యున్నత ప్రమాణాలు సాధించిన వైద్యులతో తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందించే లక్ష్యం తోనే ఈ ప్రాంతానికే చెందిన తాము ఆస్పత్రి ఏర్పాటు చేశామని తెలిపారు. ఇలాంటి తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మొద్దని కోరారు.

# పునరుత్పాదక విద్యుత్తు ఉత్పత్తిపై ప్రత్యేక దృష్టి సారించాలి... డిప్యూటీ సీఎం భట్టి

ఐదు ఏండ్లుగా పునరుత్పాదక
పాలసీ లేకపోవడంతో
రాష్ట్రానికి నష్టం
ప్రభుత్వ కార్యాలయాలు, బహిరంగ ప్రదేశాల్లో సౌర విద్యుత్తు ఉత్పతికి ఏర్పాట్లు
సాగునీటి జలాశాయాలపై ఫ్లోటింగ్ సోలార్ విద్యుత్తు ఉత్పత్తికి చర్యలు
ప్రజాభవన్‌లో టిఎస్ రెడ్కో అధికారులతో డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క సమీక్ష





**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

మారుతున్న కాలమాన పరిస్థితులు, కేంద్రం ఇతర సంస్థల నుంచి అందుతున్న ఆర్థిక సహాయం తదితర అంశాలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా పునరుత్పాదక విద్యుత్తు ఉత్పత్తిపై ప్రత్యేక దృష్టి సారించాలని డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. శుక్రవారం ప్రజాభవన్ లో పునరుత్పాదక విద్యుత్తు ఉత్పత్తిపై టిఎస్ రెడ్కో అధికారులతో డిప్యూటి సీఎం సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాలుష్య రహిత విద్యుత్తు ను ఉత్పత్తి చేయడానికి పునరుత్పాదక విద్యుత్తు వనరులపై దృష్టి కేంద్రీకరించాలని అధికారులను అదేశించారు. పునరుత్పాదక విద్యుత్తు పెంచుకునేందుకు బహిరంగ స్థలాలు, ప్రభుత్వ కార్యాలయాలు, జలాశాయాలను గుర్తించి అవసరమైన ప్రతిపాదనలు వెను వెంటనే సిద్దం చేయాలని చెప్పారు. గ్రీన్ పవర్ ఉత్పత్తికి అవసరమైన అన్ని శాఖలను భాగస్వాములుగా చేసి త్వరలో సమీక్ష చేస్తామన్నారు. గత ఐదు ఏండ్లుగా రాష్ట్రంలో పునరుత్పాదక విద్యుత్తు పాలసీ లేకపోవడం మూలంగా రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింద న్నారు. ప్రత్యేక పాలసీ లేకపోవడం మూలంగా కేంద్రం నుంచి రావాల్సిన నిధులు వినియోగించుకోలేకపోయామని, కాలమాన పరిస్థితుల్లో పెరుగుతున్న కాలుష్యాన్ని తగ్గించుకోలేకపోయామన్నారు. ప్రపంచ వ్యాప్తంగా పునరుత్పాదక విద్యుత్తు ఉత్పత్తి రంగంలో వస్తున్న మార్పులను గుర్తించి రాష్ట్రంలో వాటిని విస్తృతంగా ఆచరణలో పెట్టాలని ఆదేశించారు. రాష్ట్రంలో పవన విద్యుత్తు ఉత్పత్తికి ఎంత మేరకు అవకాశం ఉంది. ప్రస్తుతం ఈ రంగంలో ఏ మేరకు ఉత్పత్తి జరుగుతుందన్న వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యుత్తు సబ్ స్టేషన్లలో ఇప్పటి వరకు ఏర్పాటు చేసిన చార్జింగ్ స్టేషన్ల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి, విద్యుత్తు సంస్థలకు ఏ మేరకు ఆదాయం సమకూరింది, రాష్ట్రంలోని ఇతర సబ్ స్టేషన్లలో చార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు ఉన్న ఇబ్బందులు, వాటిని తొలగించడానికి తీసుకోవాల్సిన చర్యల గురించి సమీక్షలో చర్చించారు. రాష్ట్రంలో మన ఊరు మన బడి కింద 1521 పాఠశాలలో సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకోగా వీటిలో ఎన్ని పాఠశాలల్లో ఇప్పటి వరకు సోలార్ రూఫ్ టాప్ పనులు పూర్తయ్యాయి, ఎంత మేరకు విద్యుత్తును ఉత్పత్తి చేస్తున్నారన్న అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఆర్టీసీలో, సోషల్ వెల్ఫేర్ సంస్థల్లో ఏర్పాటు చేసిన సోలార్ రూఫ్ టాప్ పని తీరు గురించి ఆరా తీశారు. భారీ, మధ్యతరహ సాగు నీటి జలాశాయాల్లో ఫ్లోటింగ్ సోలార్ విద్యుత్తు ఉత్పత్తి చేయడానికి చేసిన ప్రణాళికల్లో ప్రగతి లేకపోవడానికి గల కారణాలను విశ్లేషించారు. త్వరలో సాగునీటి శాఖ అధికారులతో సమన్వయం చేసుకొని ఫ్లోటింగ్ సోలార్ విద్యుత్తు ఉత్పత్తిని అందుబాటులోకి తెచ్చే ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. గిరిజనులకు చేయూతను ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం తెచ్చిన పీఎం జన జాతి ఆదివాసి సోలార్ ప్రాజెక్టు విశేషాలు, రాష్ట్రంలో ఆప్రాజెక్టు అమలుకు అవకాశాలు ఫలితంగా గిరిజనులకు చేకూరే ప్రయోజనాన్ని అడిగి తెలుసుకున్నారు. పునరుత్పాదక విద్యుత్తు పాలసీని రాష్ట్రంలో తీసుకురావడానికి త్వరలో విద్యుత్తు సంబంధిత శాఖల ఉన్నత అధికారులతో సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో టి.ఎస్ రెడ్కో వైస్ అండ్ చైర్మెన్ జానయ్య, సింగరేణి సంస్థల చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం, టి.ఎస్ రెడ్కో జనరల్ మేనేజర్ జిఎస్‌వి ప్రసాద్, ప్రాజెక్టు డైరెక్టర్లు రామకృష్ణ, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ పరిమళం విశ్వవ్యాప్తం

కొవిడ్ మహమ్మారి మానవాళికి ఎన్నో పాఠాలు నేర్పింది. కరోనా నేర్పిన గుణపాఠం ప్రజల్లో చాలా మార్పులు తీసుకువచ్చింది. ఆరోగ్యంపై శ్రద్ధ పెరిగింది. ప్రజలు సేంద్రియ ఉత్పత్తులను వాడేందుకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు. సేంద్రియ విధానంలో సాగైన పూలతో సహజసిద్ధంగా తయారయ్యే సుగంధ పరిమళాలకు కూడా గిరాకీ పెరగడంతో 'ది ఫెర్ఫ్యూమ్ సిటీ ఆఫ్ ఇండియా'గా పేరొందిన కనౌజ్ వెలుగొందుతున్నది.గతంలో కళ తప్పిన మన దేశంలోని అత్తరు పరిశ్రమ ప్రస్తుతం కళకళలాడుతున్నది. కొవిడ్ తర్వాత మారిన ప్రజల అలవాట్ల కారణంగా ఇప్పుడిప్పుడే ఆ పరిశ్రమ పుంజుకుంటున్నది. మహమ్మారి కారణంగా ఉపాధి కోల్పోయిన యువత ఈ పరిశ్రమకు ఊపిరులూదారు. తద్వారా శతాబ్దాల నాటి కళను బతికించడమే కాకుండా అనేకమంది ఉపాధికి మార్గం సుగమం చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న స్టార్టప్‌ల సంస్కృతి అత్తరు పరిశ్రమకు పాకింది. తద్వారా బూండ్ ఫ్రాగ్రెన్సెస్, కస్తూర్, నాసో ప్రాఫ్యూ మి తదితర స్టార్టప్‌లు పురుడుపోసుకున్నాయి. ఈ స్టార్టప్‌లలో అత్యధికం మహిళా పారిశ్రామికవేత్తల ఆధ్వర్యంలో నడుస్తున్నవే.

మన దేశంలో సుగంధ పరిమళాలు, రుచికి సంబంధించిన పరిశ్రమల ద్వారా ఏటా జరుగుతున్న వ్యాపారం సుమారు రూ.10 వేల కోట్లపైనే. అత్తరు, సువాసనలు, సుగంధ పరిమళాలల్లో వినియోగించే నూనెల వాటా ఇందులో సగంపైనే ఉంటుంది. ఈ రంగంలో ప్రపంచ మార్కెట్‌లో భారత్ వాటా సుమారు 10 శాతం. రానున్న ఐదేండ్లలో అత్తరు పరిశ్రమ మరింత వృద్ధిని సాధిస్తుందని మార్కెట్ రిసెర్చ్ సంస్థ టెక్నావియో అంచనా వేసింది. టెక్నావియో ప్రకారం.. ఏటా 15 శాతం వృద్ధి నమోదయ్యే అవకాశం ఉన్నది.ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని కనౌజ్ నగరం సహజ సిద్ధమైన సుగంధ పరిమళాల పరిశ్రమకు ప్రసిద్ధి. శతాబ్దాల కిందటే కనౌజ్‌లోని వేల కుటుంబాలు అత్తరు తయారీలో నైపుణ్యం సాధించారు. డెగ్-భక్పా అనే ప్రాచీన పద్ధతిలో తయారుచేసే అత్తరుకు ప్రపంచవ్యాప్తంగా మంచి ఆదరణ ఉన్నది. మొఘలుల కాలంలో అత్తరు తయారీ ప్రారంభమైందని, అప్పటినుంచే కనౌ జ్ అత్తరు పరిశ్రమకు ప్రసిద్ధి గాంచిందని పలువురు నిపుణులు చెప్తుంటారు. అయితే కొంతమంది చరిత్రకారులు ఈ వాదనను ఖండిస్తున్నారు. మొఘలులు మన దేశానికి రాకముందు నుంచే అత్తరు పరిశ్రమ మన దేశంలో ఉన్నదని చరిత్రకారులు అంటున్నారు. సింధూ లోయలో జరిపిన తవ్వకాల్లో సుగంధ పరిమళాలకు సంబంధించిన ఆనవాళ్లు కనిపించడం వారి వాదనకు బలం చేకూరుస్తున్నది. 1980ల్లో తీసుకొచ్చిన సంస్కరణల ధాటికి దేశంలోని అత్తరు పరిశ్రమ కుదేలైంది. పశ్చిమ దేశాల నుంచి చౌకైన అత్తరు రాకతో చాలా పరిశ్రమలు మూతపడ్డా యి. 1990ల్లో కనౌజ్ పరిసర ప్రాంతాల్లో సుమారు 700 పరిశ్రమలుండేవి. 2000ల నాటికి ఆ సంఖ్య 150-200కు పడిపోయింది. చౌకైన సింథటిక్, ఆల్కహాల్ ఆధారిత సుగంధ పరిమళాల కారణంగా అక్కడి పరిశ్రమలు పోటీలో వెనుకబడ్డాయి. అతి ఖరీదైన శాండల్‌వుడ్ (చందనం) నూనెలను వినియోగించడం వల్ల స్వదేశీ అత్తరు ధరలు భారీగా ఉండేవి. అదే సమయం లో పశ్చిమదేశాల సుగంధ పరిమళాలు అతిచౌకగా లభించేవి. పోటీని తట్టుకునేందుకు స్వదేశీ పరిశ్రమలు కూడా ఆల్కహాల్‌ను వాడటం ప్రారంభించడంతో ఈ కళ అంతరించే దశకు చేరుకున్నది.కొవిడ్ కారణంగా కొత్తకొత్త రంగాల్లో అడుగుపెడుతున్న యువత.. దీనిపై కూడా దృష్టిసారించింది. దేశంలోని చేతివృత్తిదారులు, మారుతున్న వినియోగదారుల సంస్కృతికి మధ్య ఉన్న అంతరాన్ని కొత్త తరం పసిగట్టింది. వినియోగదారుల ఆలోచనలకు అనుగుణంగా అంతరించిపోయే దశలో ఉన్న ఆనాటి కళను నేటి యువత తెరపైకి తీసుకొచ్చింది. పలువురు పారిశ్రామికవేత్తలు స్టార్టప్‌ల ద్వారా అత్తరు పరిశ్రమ కు మళ్లీ పురుడుపోశారు. సేంద్రియ పద్ధతుల్లో పండించిన పూలను వాడుతూ తమకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. మట్టి, వాన కురిసేటప్పుడు వచ్చే వాసన తదితర ప్రత్యేక వెరైటీలతో విదేశాలకు ఎగుమతులు చేసే స్థాయికి ఎదిగారు. ఐరోపా, అమెరికా, జపాన్, ఆస్ట్రేలియా, మధ్యప్రాచ్య దేశాల్లో వీటికి గిరాకీ ఎక్కువ. ఆల్కహాల్ లేకపోవడంతో అరబ్ దేశా ల్లో వీటిని విరివిగా వినియోగిస్తున్నారు. మరోవైపు చుట్టుపక్కల ప్రాంతాల్లో పూలు సాగు చేసే రైతులు లాభాల బాటపట్టారు. శీతాకాలం, పెండ్లిళ్ల సీజన్, క్రిస్మస్, రంజాన్ తదితర పర్వదినాల సమయంలో వీటికి డిమాండ్ ఉంటున్నది. 6 ఎంఎల్ అత్తరును 20 డాలర్లకు విక్రయిస్తున్నారంటేనే వీటికున్న డిమాండ్‌ను అర్థం చేసుకోవచ్చు. వేగంగా అభివృద్ధి చెందుతున్న సుగంధ పరిమళాల పరిశ్రమకు కేంద్ర ప్రభు త్వం ప్రోత్సాహం అందించి వెన్నుదన్నుగా నిలవాల్సిన అవసరం ఉన్నది.



# పరిహారం.. పరిహాసం !

## రైతులకు అందని మిచౌంగ్ తుపాను పంట నష్టం

### అన్నదాతకు అందాల్సిన నష్ట పరిహారం సుమారు రూ.41 కోట్లు

### దాళ్వా పెట్టుబడులకు రైతుల ఇబ్బందులు



**ఏలూరు,అక్షిత ప్రత్యేక ప్రతినిధి :**

గడిచిన ఖరీఫ్‌లో పశ్చిమ, ఏలూరు జిల్లాలో దాదాపు నాలుగు లక్షల ఎకరాల్లో వరి, మొక్కజొన్న, పొగాకు, మినుము, పత్తి, వేరుశెనగ వంటి అనేక పంటలను రైతులు సాగుచేశారు. పంట చేతికొచ్చి మాసూలు ప్రారంభించిన సమయంలో ఒక్కసారిగా మిచౌంగ్ తుపాను విరుచుకుపడి విలయతాండవం సృష్టించింది. దీంతో ఏలూరు జిల్లాలో 37,936 ఎకరాలు, పశ్చిమలో 49,495 ఎకరాలు మొత్తం 87,431 ఎకరాల్లో రైతులు పంట కోల్పోయారు. ఈ లెక్కలు కేవలం 33 శాతం పైన దెబ్బతిన్న పంటలు మాత్రమే. 30 శాతంలోపు దెబ్బతిన్న పంట ఇంకా వేలాది ఎకరాల్లో ఉన్నప్పటికీ నిబంధనల పేరుతో ప్రభుత్వం లెక్కల్లోకి తీసుకోకుండా పక్కకు పెట్టేసింది. తుపాను దెబ్బకు అత్యధికంగా వరి పంట 69,697 ఎకరాల్లో దెబ్బతింది. మినుము, పొగాకు, పత్తి పంటలు సైతం దెబ్బతిన్న పరిస్థితి ఉంది. సంక్రాంతికి ముందే పంట నష్టపరిహారం అందిస్తామంటూ సిఎం జగన్ ప్రకటించారు. మిచౌంగ్ తుపానుకు దెబ్బతిన్న పంటలకు సంబంధించి ఏలూరు జిల్లాలో రూ. 14.87 కోట్లు, పశ్చిమగోదావరి జిల్లాలో రూ.26.06 కోట్లు సుమారు మొత్తం రూ.41 కోట్ల వరకూ రైతులకు అందాల్సి ఉంది. సంక్రాంతి పండుగ పూర్తయ్యి నెలరోజులు గడుస్తున్నా ఇప్పటికీ రైతులకు పరిహారం అందని పరిస్థితి. ఖరీఫ్‌లో ఆరుగాలం పండించిన పంట చేతికొచ్చే సమయంలో దెబ్బతిన డంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఎకరాకు రూ.35 వేలకు పైగా పెట్టుబడులు పెట్టిన రైతులకు చిల్లిగవ్వ చేతికందని పరిస్థితి ఏర్పడింది. రెండెకరాలు సాగుచేసిన రైతు దాదాపు రూ.70 వేలకు పైగా నష్టపోగా, ఐదెకరాలు సాగుచేసిన రైతు దాదాపు రూ.రెండు లక్షల వరకూ నష్టాన్ని చవిచూశారు. జిల్లాలో 80 శాతం సాగు కౌలు రైతులే చేస్తున్నారు. దీంతో కౌలు రైతులకు కోలుకో లేని దెబ్బతగలింది. ఖరీఫ్ దెబ్బతినడంతో రైతుల కు చేతిలో చిల్లిగవ్వలేకుండా పోయింది. దీంతో దాళ్వాపెట్టుబడుల కోసం నానా ఇబ్బందులు పడు తున్నారు. పంట నష్టం అందిస్తే ఎంతోకొంత ఆస రాగా ఉంటుందని అన్నదాత కళ్లుకాయలు కాసేలా ఎదురుచూస్తున్నాడు. ప్రభుత్వం మాత్రం రైతు లను పరిహారం అందించకుండా పరిహసిస్తున్న దుస్థితి కొనసాగుతోంది. ఎన్నికల నోటిఫికేషన్ వెలుబడితే ఎన్నికలు పూర్తయ్యి కొత్త ప్రభుత్వం కొలువుదీరే వరకూ రైతులకు పంట నష్ట పరిహారం అందే అవకాశం లేకుండా పోనుంది. దీంతో నష్ట పరిహారం వెంటనే విడుదల చేసి రైతులకు అండగా నిలవాలని అన్నదాత కోరుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పంట నష్ట పరిహారం వెంట నే విడుదల చేయాలని రైతు సంఘాలు కోరుతున్నాయి.ఖరీఫ్ సీజన్‌లో ఏర్పడిన వర్షాభావ పరిస్థితు లతో ఏలూరు జిల్లాలో తీవ్ర కరువు ఏర్పడింది. చింతలపూడి, చాట్రాయి, కామవరపుకోట, ద్వారకాతిరుమల, బుట్టాయగూడెం వంటి అనేక మండలాల్లో రైతులు తీవ్ర దుర్భిక్ష పరిస్థితిని ఎదుర్కొన్నారు. సాగునీరు లేక పంటలు ఎండిపోవడంతో పశువుల మేతగా వదిలేయాల్సిన పరిస్థితి నెలకొంది. అధికారుల లెక్కల ప్రకారం కరువు నేపథ్యంలో దాదాపు 12 వేల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నట్లు తేల్చారు. ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్, చింతలపూడి ఎమ్మెల్యే ఎలిజా, మిగిలిన ప్రజాప్రతినిధులు దెబ్బతిన్న పంటలను పరిశీలించి పరిహారం అందేలా చేస్తామని రైతుల కు మాటిచ్చారు. జిల్లాలో ఏ ఒక్క మండలాన్నీ కరువు మండలంగా ప్రభుత్వం ప్రకటించలేదు. నిబంధనల పేరుతో దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం కూడా ఇవ్వని పరిస్థితి నెలకొంది. కరువుతో దెబ్బతిన్న పంటలకు పరిహారం అందించాలని రైతులు కోరుతున్నారు.

# పట్టణాల్లో నిరుద్యోగిత 6.5% - మహిళల నిరుద్యోగిత రేటు 8.6 శాతం

**న్యూఢిల్లీ,అక్షిత ప్రత్యేక ప్రతినిధి :**

పట్టణ ప్రాంతాల్లో నిరుద్యోగం రేటు మూడో త్రైమాసికంలో (అక్టోబరు-డిసెంబరు 2023) 15 ఏళ్ల కంటే ఎక్కువ వయసున్న వ్యక్తులకు 6.5 శాతంగా నమోదైంది. మహిళల నిరుద్యోగిత రేటు 8.6 శాతం నమోదైంది. ఈ మేరకు కేంద్ర గణాంకాల, కార్యక్రమాల అమలు మంత్రిత్వశాఖ ఒక ప్రకటనలో తెలిపింది. పట్టణ ప్రాంతాల్లో శ్రామికశక్తి భాగస్వామ్య రేటు (ఎల్ఎఫ్‌పిఆర్) 2022 మూడో త్రైమాసికంలో 48.2 శాతం నుండి 15 ఏళ్లు, అంతకంటే ఎక్కువ వయసు గల వ్యక్తుల కోసం 2023 మూడో త్రైమాసికంలో 49.9 శాతానికి పెరుగుతున్న ధోరణిని చూపించిందని మంత్రిత్వశాఖ తెలిపింది. అదే కాలంలో, మహిళా శ్రామికశక్తి భాగస్వామ్య రేటు 22.3 శాతం నుంచి 25 శాతానికి పెరిగింది. ఇది ఎల్ఎఫ్‌పిఆర్‌లో మొత్తం పెరుగుతున్న ధోరణిని ప్రతిబింబిస్తుందని తెలిపింది. వర్కర్-పాపులేషన్ రేషియో (డబ్ల్యుపిఆర్)లో పెరుగుతున్న ట్రెండ్ గుర్తించింది. పట్టణ ప్రాంతాల్లో ఎల్ఎఫ్‌పిఆర్ అక్టోబర్ %--% డిసెంబర్ 2022లో 44.7 శాతం నుండి అక్టోబర్ %--% డిసెంబర్ 2023 నాటికి 46.6 శాతానికి పెరిగింది. పురుషుల్లో ఈ కాలంలో ఇది 68.6 శాతం నుండి 69.8 శాతానికి పెరిగింది. మహిళల్లో ఇది 20.2 శాతం నుండి 22.9 శాతానికి పెరిగింది. ఏప్రిల్-జూన్ 2023లో పట్టణ ప్రాంతాల్లో నిరుద్యోగిత రేటు ఏడాది క్రితం 7.6 శాతం నుండి 6.6 శాతానికి తగ్గింది. ప్రధానంగా దేశంలో కోవిడ్-సంబంధిత పరిమితుల అస్థిరమైన ప్రభావం కారణంగా ఏప్రిల్-జూన్ 2022లో నిరుద్యోగం ఎక్కువగా ఉంది.



# దశాబ్దం నుంచి దగా

## మోడీ హామీలు నీటి మీద రాతలే! రెట్టింపు కాని అన్నదాతల ఆదాయం ఇది రాష్ట్రాలకు సంబంధించిన అంశమంటూ బుకాయింపు



**న్యూఢిల్లీ :అక్షిత ప్రత్యేక ప్రతినిధి :**

అది 2016వ సంవత్సరం ఫిబ్రవరి నెల. పార్లమెంటులో బడ్జెట్ ప్రవేశపెట్టడానికి ప్రభుత్వం సిద్ధమవుతున్న తరుణం. ఆ సమయంలో ప్రధాని నరేంద్ర మోడీ ఓ వీడియో సందేశాన్ని విడుదల చేశారు. 2022 నాటికి దేశంలో అన్నదాతల ఆదాయం రెట్టింపు చేస్తానని అందులో సగర్వంగా ప్రకటించారు. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు చేయాల్సిన ప్రయత్నాలన్నీ చేస్తామని 2019లో విడుదల చేసిన ఎన్నికల ప్రణాళికలో కూడా బిజెపి నమ్మబలికింది. ఇందుకోసం సంస్థాగత సంస్కరణల నిమిత్తం నగదు బదిలీ సహా పలు చర్యలను ఏకరువు పెట్టింది. ఐదు సంవత్సరాలు గడిచిపోయాయి. ఆ హామీ అలాగే మిగిలిపోయింది. పైగా బిజెపి హయాంలో రైతన్నల ఆదాయం మరింత పడిపోయింది.

### ఇవీ వాస్తవాలు

2022-23 సంవత్సరపు లెక్కలు ఇంకా అందుబాటులోకి రాలేదు. 2021లో విడుదల చేసిన సర్వే నివేదిక ప్రకారం 2015-16లో రూ.96,703గా ఉన్న రైతు కుటుంబాల సగటు వార్షిక ఆదాయం 2018-19 నాటికి రూ.1,22,616కి పెరిగింది. దీనిని బట్టి అర్థమయింది ఏమిటంటే రైతుల ఆదాయం కేవలం నామమాత్రంగా 2.98% మాత్రమే పెరిగింది. 2002-03 నుండి 2012-13 మధ్య కాలం వరకూ రైతు కటుంబాల సగటు వార్షిక ఆదాయం 3% మేర పెరగగా తాజాగా ఆ స్థాయిలో కూడా పెరుగుదల లేకపోవడం గమనార్హం. 2003-2013 మధ్య దశాబ్ద కాలం దేశాన్ని కాంగ్రెస్ నేతృతత్వంలోని యూడీఎఫ్ పరిపాలించింది. ఇక్కడ గమనించాల్సిన ముఖ్యమైన విషయమేమంటే 2015-16 నుండి పంటల సాగు ద్వారా వచ్చిన ఆదాయం ఏటా 1.5% మేర తగ్గుతూ వస్తోంది.

### రాష్ట్రాల పైకి నెట్టేసిన కేంద్రం

రైతుల ఆదాయం తగ్గుతున్నప్పటికీ దేశీయ వ్యవసాయ రంగం గత దశాబ్ద కాలంలో 3.8% వృద్ధి నమోదు చేసింది. అంతకుముందు దశాబ్ద కాలంలో కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ హయాంలో ఈ వృద్ధి 3.5%గా నమోదైంది. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని ఇచ్చిన హామీ అమలులో పురోగతిపై గత సంవత్సరం డిసెంబరులో అడిగిన ప్రశ్నకు కేంద్ర వ్యవసాయ మంత్రి నరేంద్ర సింగ్ తోమర్ సమాధానమిస్తూ 'వ్యవసాయం రాష్ట్రానికి సంబంధించిన అంశం. రాష్ట్రంలో వ్యవసాయాభివృద్ధి, రైతుల సంక్షేమానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వాలే అవసరమైన చర్యలు తీసుకుంటాయి' అని చెప్పి తప్పించుకున్నారు. రాష్ట్రాల ప్రయత్నాలకు కేంద్రం విధానపరమైన చర్యలు, బడ్జెటరీ మద్దతు, వివిధ పథకాలు-కార్యక్రమాల ద్వారా మద్దతు మాత్రం అందిస్తుందని చెప్పుకొచ్చారు.

### భూమి లేని రైతులకు అందని పథకం

వ్యవసాయ రంగం కోసం మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకం ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి. దీనిని పీఎం కిసాన్ అని పిలుస్తున్నారు. ఈ నగదు బదిలీ పథకాన్ని 2019లో ప్రారంభించారు. గత సంవత్సరం డిసెంబరులో పార్లమెంటుకు ప్రభుత్వం అందజేసిన సమాచారం ప్రకారం ఈ పథకం ద్వారా ఇప్పటి వరకూ 11 కోట్ల మంది రైతులు లబ్ది పొందారు. అయితే దేశలోని వ్యవసాయ కార్మికుల్లో కనీసం 55%గా ఉన్న భూమిలేని రైతులు ఈ పథకం పరిధిలోకి రావడం లేదు.

### ఇవీ అంచనాలు

లక్ష్య సాధన కోసం కార్యాచరణ ప్రణాళికను రూపొందించేందుకు 2016లోనే ప్రభుత్వం ఓ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ 2012-13లో జాతీయ శాంపిల్ సర్వే కార్యాలయం అందించిన సమాచారాన్ని ఉపయోగించుకుంటూ 2015-16లో భారతీయ రైతుల జాతీయ సగటు వార్షిక ఆదాయం రూ.96,703 ఉంటుందని అంచనా వేసింది. దీని ఆధారంగానే 2022 నాటికి రైతుల ఆదాయం రూ.1,92,694 (2015-16 ధరల ప్రకారం) ఉండాలని లక్ష్యంగా నిర్దేశించింది. 2022-23 ధరల ప్రకారమైతే అన్నదాతల వార్షిక సగటు ఆదాయం రూ.2,71,378 ఉండాలని కూడా తెలిపింది. ఈ లక్ష్యాన్ని సాధించాలంటే ఏడు సంవత్సరాల పాటు వ్యవసాయ ఆదాయం ఏటా 10.4% వృద్ధి సాధించాల్సి ఉంటుందని లెక్కలు వేసింది.

### అమలుకు నోచని జాతీయ కమిషన్ సిఫార్సులు

రైతులపై ఏర్పాటు చేసిన జాతీయ కమిషన్ చేసిన సిఫార్సులకు 2018-19 బడ్జెట్‌లో మోడీ ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. పంటల కనీస మద్దతు ధరలు సగటు ఉత్పత్తి వ్యయం కంటే కనీసం యాభై శాతం అదనంగా ఉండాలన్న సిఫార్సును ఆమోదించింది. దీనికి కట్టుబడి ఉంటామని 2022 డిసెంబరులో వ్యవసాయ మంత్రి పార్లమెంటుకు తెలియజేశారు. అయితే గత దశాబ్ద కాలంలో కనీస మద్దతు ధరల పెంపు యూపీఏ హయాంతో పోలీస్తే కనిష్ట స్థాయిలోనే ఉన్నదని ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయి.

### వ్యవసాయ చట్టాలపై వెనక్కి

ఇక 2020లో మోడీ ప్రభుత్వం మూడు వ్యవసాయ చట్టాలను తీసుకొచ్చిన విషయం తెలిసిందే. ఈ చట్టాల ద్వారా వ్యవసాయ వాణిజ్యం పెరుగుతుందని, రైతులు ఎలాంటి ఆంక్షలు లేకుండా తమ ఉత్పత్తులను ప్రైవేటు కంపెనీలకు అమ్ముకోవచ్చునని తెలిపింది. అయితే ఈ చట్టాలు వ్యవసాయ రంగాన్ని కార్పొరేటీకరించేందుకు ఉద్దేశించినవేనని రైతులు ఆందోళనకు దిగారు. ఈ చట్టాలపై తీవ్ర నిరసనలు వ్యక్తం కావడం, అన్నదాతలు దీర్ఘకాలం ఉద్యమించడంతో 2021లో వాటిని కేంద్రం వెనక్కి తీసుకోక తప్పలేదు.

# చేనేత అధోగతి..!

**కృష్ణా, అక్షిత ప్రత్యేక ప్రతినిధి :**

'చేనేత వృత్తి రక్షణకు అవసరమైన రాయితీలను ప్రభుత్వం నిలిపివేయడం సమస్యగా మారింది. ప్రభుత్వ ప్రోత్సాహం కొరవడడంతో చేనేత వస్త్రాలు నేతన్నలకు భారంగా మారాయి. దీని ప్రభావంతో వస్త్ర విక్రయాలు మందగించి ఉత్పత్తులు క్రమక్రమంగా క్షీణించిపోతున్నాయి. కృష్ణా జిల్లాలో ఐదేళ్ల ఉత్పత్తులను పరిశీలిస్తే ఈ విషయం తేటతెల్లం అవుతుంది. చేనేత కార్మికులకు చెల్లించే మజూరీ రోజువారీ కుటుంబ పోషణకు చాలక వారు ఇతర వృత్తులలోకి మళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. 2019లో అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం 'నేతన్న నేస్తం' పథకాన్ని ప్రవేశపెట్టింది. సొంత మగ్గాలపై నేత నేసే నేతన్నలకు ఒక్కొక్కరికి నెలకు రూ.2 వేల చొప్పున ఏడాదికి రూ.24 వేలు అందిస్తోంది. అయితే చేనేత వృత్తి సంరక్షణకు గతంలో ప్రభుత్వాలు ఇచ్చే రాయితీలను నిలిపివేసింది. వస్త్ర ఉత్పత్తులకు అవసరమైన ముడి నూలుపై ఉన్న 40 శాతం సబ్సిడీని, పండుగల సమయంలో వస్త్ర ఉత్పత్తుల విక్రయాలను ప్రోత్సహించేందుకు ఇచ్చే 30 శాతం రాయితీని నిలిపివేసింది. దీంతో 2019లో రూ.1,000 విలువ కలిగిన చేనేత వస్త్రాల ధర తాజాగా రూ.1300కు చేరింది. ఇది మార్కెట్‌పై ప్రభావం చూపింది. వస్త్ర విక్రయాలు మందగించాయి. గతంలో నెలకు లక్ష రూపాయల వరకు విక్రయించే అతిపెద్ద సొసైటీల్లోనూ రూ.65 వేల నుంచి రూ.70 వేలకు అమ్మకాలు పడిపోయాయి. 2019-20 ఆర్థిక సంవత్సరంలో జిల్లాలోని 37 సొసైటీల్లో 21 లక్షల 41 వేల మీటర్ల వరకు వస్త్రాల ఉత్పత్తి జరిగితే, గత ఆర్థిక సంవత్సరంలో 15 లక్షల 40 వేల మీటర్లకు ఉత్పత్తి తగ్గింది. ఆరు లక్షల మీటర్లకుపైగా ఉత్పత్తి తగ్గిపోయింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో డిసెంబర్ వరకు గడిచిన తొమ్మిది నెలల కాలంలో జరిగిన ఉత్పత్తిలోనూ ఎటువంటి పురోగతీ కనిపించలేదు.





www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com



# ఇక్కడ ఎవరి ఐడియాలజీ వాళ్లది

ఒకరితో ఒకరిని పోల్చి మాట్లాడటం సినిమారంగంలో కామనే. హీరోల విషయంలో అది మరీ కామన్. అందునా ఇద్దరూ రాజకీయపార్టీలు నెలకొల్పిన స్టార్ హీరోలైతే ఇక చెప్పేదేముంది? వారి విజయాలపై అపజయాలపై స్టోరీలే రాసేస్తుంటారు నెటిజన్స్. ముఖ్యంగా సోషల్ మీడియా ఎక్కువయ్యాక ఈ ట్రెండ్ మరీ ఎక్కువైంది. రీసెంట్‌గా అగ్ర నటుడు కమల్‌హాసన్ ఈ అంశంపైనే ప్రశ్నలను ఎదుర్కొన్నారు. వివరాల్లోకెళ్తే.. 'తమిళ వట్రి కళగం' పేరుతో నటుడు విజయ్ ఇటీవలే పార్టీ నెలకొల్పిన విషయం తెలిసిందే. లోక్‌సభ ఎన్నికలు రానున్న సందర్భంగా సినిమాలకు పూర్తిగా దూరమవుతున్నట్టు విజయ్ ప్రకటించారు. ఈ విషయంపై కమల్‌కి మీడియా నుండి ప్రశ్నలెదురయ్యాయి. సాటి హీరో సినిమాలను వదిలి పూర్తి జీవితం రాజకీయాలకే అంకితం చేస్తుంటే, మీరు రాజకీయ పార్టీ పెట్టి కూడా సినిమాలు చేస్తున్నారు. అనేది? అనేది కమల్‌కి ఎదురైన ప్రశ్న. కమల్ మాట్లాడుతూ 'ముందు విజయ్‌కి శుభాకాంక్షలు తెలుపుతున్నాను.







# న్యాయ పోరాటానికి దిగిన త్రిష..

ఇరవై ఏళ్లకు పైనే కెరీర్. నేటికీ చెదరని స్టార్ స్టేటస్ వెరసి త్రిష కృష్ణన్. గత ఏడాది మూడు సినిమాల్లో కథానాయికగా నటించింది త్రిష. మూడూ ప్రెస్టేజియస్ పాజెక్టులే. ఈ ఏడాది అయిదు సినిమాలు ఆమె చేతిలో ఉన్నాయి. వాటిలో చిరంజీవి 'విశ్వంభర' ఒకటి. ఇంత లాంగ్విటీ ఉన్న హీరోయిన్లు అరుదుగా మాత్రమే ఉన్నారని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. వీటన్నింటినీ మించి త్రిష మంచి నటి. అంతటి ప్రతిభావంతురాలు కాబట్టే నేటికీ కథానాయికగా ఆదరింపబడుతున్నారమె. అలాంటి నటిని గౌరవించాల్సింది పోయి, నోటికొచ్చినట్టు తూలనాడాడు తమిళనాడు ఏఐఏడీఎంకే నాయకుడు ఏవీ రాజు. త్రిష వ్యక్తిగత జీవితాన్ని ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేశాడు. ఆ వార్తలు, వీడియోలు సామాజిక మాధ్యమాల వేదికగా విపరీతంగా వైరల్ అయ్యాయి. రాజు వ్యాఖ్యలను ఖండిస్తూ తీవ్ర విమర్శలు కూడా వెల్లువెత్తాయి. త్రిషకు చిత్ర పరిశ్రమ నుంచి కూడా మద్దతు లభించింది. ఈ పరిణామంపై ఇప్పటికే స్పందించిన త్రిష.. రీసెంట్‌గా ఏవీ రాజుపై న్యాయపోరాటానికి దిగింది. అతనిపై పరువునష్టం దావా వేసింది. ట్విటర్ వేదికగా కేసుకు సంబంధించిన వివరాలను తెలియజేసింది. మరి ఈ గొడవ ఇంకెంత దూరం వెళ్తుందో చూడాలి.

# తెలుగు నేర్చుకుంటున్నా!

నిజంగా జాన్వీకపూర్ లక్కీ హీరోయిన్. తెలుగులో ఎంట్రీ ఇస్తూనే రెండు భారీ సినిమాల్లో కథానాయికగా అవకాశాలను దక్కించుకుంది. ఈ భామ అరంగేట్ర చిత్రం 'దేవర' షూటింగ్ జరుగుతుండగానే.. మరో అగ్ర హీరో రామ్‌చరణ్ సరసన నాయికగా ఛాన్స్ కొట్టేసింది. బుచ్చిబాబు దర్శకత్వంలో రామ్‌చరణ్ నటిస్తున్న స్పోర్ట్స్ డ్రామా చిత్రంలో జాన్వీకపూర్‌ను కథానాయికగా ఎంపిక చేసిన విషయం తెలిసిందే. ఈ రెండు పాన్ ఇండియా సినిమాలే కావడం విశేషం. తెలుగులో భారీ సినిమా అవకాశాలతో జాన్వీకపూర్ చాలా ఆనందంగా ఉందట. తన తల్లి, దివంగత శ్రీదేవిని ఆదరించినట్లుగానే తెలుగు ప్రేక్షకులు తనపై ప్రేమాభిమానాలు చూపిస్తారనే నమ్మకంతో ఉందట. ఈ నేపథ్యంలో తాను తెలుగు భాషలో ప్రత్యేక శిక్షణ తీసుకుంటున్నట్లు తెలిపింది జాన్వీకపూర్. ఇక నుంచి ఈ రెండు చిత్రాల సెట్స్‌లో తెలుగులోనే కమ్యూనికేట్ చేస్తానని, భవిష్యత్తులో హిందీతో పాటు టాలీవుడ్‌కు సమ ప్రాధాన్యం ఇస్తానని జాన్వీకపూర్ పేర్కొంది.



స్టైలిష్ లుక్ లో అదరగొడుతున్న ఇస్మార్ట్ బ్యూటీ..

# ఆత్మ రక్షణకు కరాటే ఉపయుక్తం..గుత్తా అమిత్ రెడ్డి

### ది తైక్వాండో అసోసియేషన్ ఆఫ్ నల్గొండ డిస్ట్రిక్ట్ ఆధ్వర్యంలో కలర్ బెల్ట్ ప్రమోషన్ టెస్ట్

### కలర్ బెల్ట్ లను అందజేసిన గుత్తాఅమిత్



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

ది తైక్వాండో అసోసియేషన్ ఆఫ్ నల్గొండ డిస్ట్రిక్ట్ ఆధ్వర్యంలో కలర్ బెల్ట్ ప్రమోషన్ టెస్ట్ ను నల్గొండ పట్టణంలోని ఎస్బిఆర్ గార్డెన్ లో శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథి గుత్తా వెంకటరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి అర్హత సాధించిన విద్యార్థులకు సాధించిన విద్యార్థులకు కలర్ బెల్టులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలోనే చదువుతోపాటు, క్రీడల్లో పాల్గొనడం వల్ల శారీరక, మానసిక దృఢత్వం పొందుతారన్నారు. తైక్వాండోను నేర్చుకోవడం ద్వారా తమను తాము కాపాడుకోవచ్చున్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించడం ద్వారా ఉద్యోగ అవకాశాలను కూడా పొందవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా ఆర్గనైజర్ అంబటి ప్రణీత్ ను అభినందించారు.కార్యక్రమంలో జిల్లా స్పోర్ట్స్ అధికారి మక్బుల్ అహ్మద్, బిసి గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ కత్తుల శంకర్, ది టైక్వాండో అసోసియేషన్ అఫ్ నల్గొండ డిస్ట్రిక్ట్ సెక్రటరీ మాస్టర్ యునస్ కమల్, కోశాధికారి అంబటి ప్రణీత్, బీఆర్ఎస్ నాయకులు యామ దయాకర్, సీనియర్ క్రీడాకారులు అశోక్, దివ్య, సరయు, కందుల సంపత్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ ట్రాలీల దొంగల ముఠా ఆరెస్ట్

- 4ట్రాలీలు, రెండు ట్రాక్టర్లు స్వాధీనం, ఆరుగురు నిధితుల రిమాండ్..
- ఎనమిది నెలల్లో ఒక ట్రాక్టర్, నాలుగు ట్రాలీల దొంగలింపు ఆడ్డదారిలో డబ్బులు సంపాదించేందుకు ట్రాలీల చోరీని ఎంచుకున్న కూలీలు...
- వివరాలను వెల్లడించిన జోగిపేట సీఐ అనిల్ కుమార్



**ఆందోలు, అక్షత ప్రతినిధి:**

పొలాల వద్ద, గ్రామాల శివారు ప్రాంతాల్లో ఉంచిన ట్రాక్టరు ట్రాలీలను ఆపహరించే దొంగల ముఠాను పోలీసులు పట్టుకొని ఆరెస్టు చేశారు. వీరి వద్ద నుండి రెండు ట్రాక్టర్లు,4 ట్రాలీలను స్వాధీనం చేసుకొని, ఆరుగురు నిందితులను ఆరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. కూలీ పనులు చేసుకుంటూ వచ్చే డబ్బులతో సంతృప్తి చెందక అడ్డదారిలో తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనుకొని చివరికి కటకటాల పాలయ్యారు. ఈ ఘనటకు సంబందించిన శుక్రవారం జోగిపేట సర్కిల్ కార్యాలయంలో సీఐ అనిల్ కుమార్ విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. చౌటకూర్ మండలంలోని సుల్తాన్ పూర్ గ్రామానికి చెందిన బండ్ల విఠల్ రెడ్డి తన వ్యవసాయ పొలం వద్ద ఉంచిన ట్రాలీ గత ఏడాది సెప్టెంబర్ 1 చోరీ జరిగిందని పుల్కల్ పోలీస్టేషన్లో కేసునమోదైంది. శుక్రవారం ముదిమాణిక్యం చౌరస్తాలో పోలీసులు వాహనాల తనిఖీ చేపడుతున్న క్రమంలో ఆదే సమయంలో అటువైపుగా వస్తున్న టాక్టరు ఇంజన్ పై ఆరుగురు వ్యక్తులు పోలీసులను గమనించి ట్రాక్టరు, ట్రాలీని వదిలి పెట్టి పారిపోతుండగా పోలీసులు వారిని చాకచక్యంగా పట్టుకొని విచారణ చేపట్టారు. ఈ విచారణలో వారు చేసిన దొంగతనాలకు సబంధించి వివరాలు బయటపడ్డాయి.



జిన్నారం మండలం సోలంకి, చౌటాకూర్ సుల్తాన పూర్, వెండికోల్, శివంపేట సంగారెడ్డి జిల్లా ఇరిగిపల్లిలలో నాలుగు ట్రాలీలతో పాటు ఒక ట్రాక్టరును చోరికి పాల్పడి విక్రయించేందుకు తరలిస్తున్న క్రమంలో వాటికి సంబందించి వారి వద్ద ఎటువంటి ఆధారాలు అభించకపోవడంతో వారిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. చోరికి పాల్పడిన ట్రాక్టర్ తో పాటు ట్రాలీల విలువ రూ. 8.10 లక్షలు ఉంటుందన్నారు. చోరికి పాల్పడిన చౌటకూర్ మండలం శివంపేట గ్రామానికి చెందిన ఆలకుంట నరేష్, రాజీవ్. ల్యాగల రవికుమార్, వడ్డే శ్రీను, వడ్డే కుమార్, బండారి రవి లను ఆరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు సీఐ తెలిపారు.

# ఆశీర్వదించండి మీ వెంటే ఉండి మీ కోసం పనిచేస్తా..

### శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో సునీతా మహేందర్ రెడ్డి



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికలలో తప్పనిసరిగా కాంగ్రెస్ పార్టీ టికెట్ పై పోటీ చేయడం లాంఛనమే అని తెలియపరుచుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ కార్యాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో



పాల్గొన్న సునీతా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ చట్టసభల్లో మహిళలకి ప్రాధాన్యత ఇవ్వడమే కాదు వారిని చట్టసభల్లోకి పంపే బాధ్యత కూడా మహిళలు, పురుషులు తీసుకోవాలి అని ఆమె అన్నారు. ప్రజా పాలనతో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అందరిమన్ననలు పొందారు అని స్ఫూర్తి తోనే కాంగ్రెస్ పార్టీ లో చేరి చారిత్రాత్మకమైన చేవెళ్ళ ప్రాంతం లో ఉన్న ఎంపీ పరిధిలో అసెంబ్లీ సెగ్మెంట్లలో మా కుటుంబానికి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా లోని చేవెళ్ల పార్లమెంట్ టికెట్ కావాలని అడగడం జరిగింది అని దానికి కాంగ్రెస్ అధిష్టానం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ప్రజా బహుల్యంలోకి వచ్చానని మీ ఆడపడుచు గా ఆదరించి నాకు మీ అమూల్యమైన ఓటు వేసి గెల్పించాలని ఆమె అభ్యర్థించారు. శేరిలింగంపల్లిలోని వివిధ డివిజన్ ల పరిధిలోనీ సమస్యలు ఈ సందర్భంగా సమావేశంలో ఏకరువు పెట్టారు. దానికి సత్వరం సమస్య పరిష్కారం కోసం సంబంధిత అధికారులను శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ కలసి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కోమరగొని సురేష్ గౌడ్ మాట్లాడుతూ శేరిలింగంపల్లి లో బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే అరేకపుడి గాంధీ గతంలో టీడీపీ నుండి గెలిచి అధికారంలో ఉన్న బి.ఆర్ఎస్ లో చేరి పార్టీ నీ ఒక తన వర్గం పరిమితం చేసి పార్టీ నిర్మాణంలో కష్టపడి పనిచేసిన వారిని పొమ్మన లేక పొగ పెట్టారని ఇప్పుడు అదే ఎమ్మెల్యే గాంధీ బి.ఆర్.ఎస్ లో గెలిచి అధికారంలో ఉన్న కాంగ్రెస్ లోకి చేరే అవకాశ వాద రాజకీయ ప్రయత్నాలను అడ్డుకోవాలని సభాముఖంగా విజ్ఞప్తి చేశారు. అలాగే ప్రజా నాయకుడిగా ఉన్నా జగదీశ్వర్ గౌడ్ ను ఓడిపోయిన చోటే కాంగ్రెస్ పార్టీ నియోజకర్గ ఇంచార్జీ గా నియమించటం సి.ఎం రేవంత్ రెడ్డి పని తీరును అభినందనీయం అని అన్నారు. కొండాపూర్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ మహిపాల్ యాదవ్ మాట్లాడుతూ 10ఏళ్లు అధికారము లో లేకున్నా అంకిత భావంతో కాంగ్రెస్ పార్టీనీ అంటిపెట్టుకుని ఉన్న కాంగ్రెస్ వీర విదేయులకి సముచిత స్థానం కల్పించాలని కోరుతూ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి విజయం కోసం సైనికుల వలే పనిచేస్తాం అని అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ బూత్ కన్వీనర్లు మాట్లాడుతూ సమన్వయంతో పని చేసి కాంగ్రెస్ పార్టీ ఎంపీ నీ భారీ మేజారిటి గెలిపిస్తం అని అన్నారు. అనంతరం పూజిత జగదీశ్వర్ గౌడ్, సునీతా మహేందర్ రెడి సమక్షంలో మయూరి నగర్, ఓంకార్ నగర్, సుభాష్ చంద్రబోస్ నగర్, నడిగడ్డ తాండా, స్టాలిన్ నగర్, ప్రశాంత్ నగర్, హుడా కాలనీ, ఎల్లమ్మ బండ వివిధ కాలనీల నుండి భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమంలో అతిరథ మహారథుల పాల్గొన్నారు.

# సీతారామా ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట

### మంత్రి కోమటిరెడ్డి, ఎమ్మెల్యేలు బిఎల్ఆర్, జైవీర్ రెడ్డి

### ఆలయ కమిటీ చైర్మన్ సాతునూరి వెంకటేశ్వర్లు



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మండలంలోని చిల్లాపురం శ్రీ సీతారామ, లక్ష్మణ, ఆంజనేయ స్వామి దేవస్థానం విగ్రహ ప్రతిష్ట మహొూత్సవం ఈనెల 24, 25, 26న నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్, ప్రముఖ రైస్ మిల్లర్ సాతునూరి వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం స్థానికంగా మాట్లాడుతూ మండల పరిధిలోని చిల్లా పురం గ్రామంలో నిర్మించిన శ్రీశ్రీశ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి దేవస్థానం గణపతి కీర్తి ధ్వజ విగ్రహ యంత్ర ప్రతిష్ట మహొూత్సవం కార్యక్రమాలను శనివారం నాడు వేద పండితులు అనుమల వెంకటేశ్వర శర్మ, శరత్ కుమార్ శర్మల పర్యవేక్షణలో శని, ఆది, సోమవారాలలో అత్యంత వైభవోపేతంగా ఆలయ ప్రతిష్ట మహొూత్సవ కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు. శనివారం ఉదయం మంగళ వాయిద్యాలతో గోపూజ, వేద స్వస్తి, విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం, సాయంత్రం అగ్ని మధనం, వాస్తు మండపారాధన, వాస్తు హొూమం అనంతరం మంత్రపుష్పం తీర్థ ప్రసాద వితరణ జరుగుతుందన్నారు. అదేవిధంగా 25న ఆదివారం విఘ్నేశ్వర పూజతో ప్రారంభమై సాయంత్రం వేళ బలిహరణ శ్రీ సీతారామచంద్ర స్వామి విగ్రహాల ప్రతిష్ట, ఊరేగింపు, రామతారకమూల మంత్ర హొూమాలు నిర్వహించబడతాయని సాయంత్రం తీర్థప్రసాద వితరణ ఉంటుందన్నారు. 26న సోమవారం విఘ్నేశ్వర పూజతో ప్రారంభమయ్యే కార్యక్రమాలు ఉదయం 10:10 నిమిషాలకు ఉత్తరా నక్షత్ర యుక్త, మేషలగ్న పుష్కరాంశమున ప్రతిష్ట ముహూర్తము, యంత్ర స్థాపన, విగ్రహ ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట, కళాన్యాసము కళా హొూమం తోబాటు సీతారాముల వారికి



ప్రతిష్ట దేవతలకు ప్రధమ పూజ, మంటప ఆవాహిత దేవతా హొూమములు, మహా పూర్ణాహుతి, శాంతి కళ్యాణం ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలు వినియోగం, అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. 26న జరిగే విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, సాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి, జిల్లా ఎస్పీ చందన దీప్తి, మిర్యాలగూడ ఆర్డీవో బి.చెన్నయ్య, మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ, మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కరరావు, తిప్పన విజయసింహారెడ్డి, జూలకంటి రంగారెడ్డి, రాష్ట్ర రైసుమిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, మిర్యాలగూడ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, పట్టణ ప్రముఖ వ్యాపారస్తులు, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ కార్యవర్గ సభ్యులు, దాతలు హాజరవుతారని మూడు రోజులు పాటు అత్యంత వైభవపీతంగా నిర్వహించబడే ఆలయ ప్రతిష్ట కార్యక్రమాలలో భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ అధ్యక్షులు సాతునూరి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు కోట్ల శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి అనుముల శ్రీనివాస్ రెడ్డిలు కోరారు.

# నూతన ఎస్సైని కలిసిన జర్నలిస్టులు



**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

రామన్నపేట మండల నూతన ఎస్ఐ గా పదవి బాధ్యతలు చేపట్టిన పి మల్లయ్య ను శుక్రవారం జర్నలిస్టులు పోలీస్ స్టేషన్ లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.ఎస్ఐ పి. మల్లయ్య మాట్లాడుతూ శాంతి భద్రత విషయంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తేజ టివి రిపోర్టర్ కొండ మల్లేష్, మరో కిర ణాలు రిపోర్టర్ తెలుసురి మల్లేష్, తీన్మార్ రిపోర్టర్ బత్తుల గణేష్, అక్షిత రిపోర్టర్ ముత్యాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మునిసిపల్ కమీషనర్ ను సన్మానించిన టీఎస్ మీసా

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మునిసిపల్ కమీషనర్ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఎండి.యుసుఫ్ ను తెలంగాణ రాష్ట్ర ముస్లిం మైనారిటీ సర్వీస్ అసోసియేషన్ మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం మునిసిపల్ కార్యాలయంలో సన్మానించారు. అసోసియేషన్ బాధ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం మైనారిటీలలో పేదరిక నిర్మూలన కు కృషి చేయాలని, సంఘం బలోపేతానికి సూచనలు సలహాలు ఇచ్చారు.



# ఎమ్మెల్యే లాస్య నందిత మృతి బీఆర్ఎస్ కు తీరని లోటు....

### పార్థవ దేహానికి నివాళులర్పించిన బిఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్....

### పాడే మోస్తున్న మాజీ మంత్రి హరీష్ రావు...

### జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి....




**జనగామ, అక్షిత ప్రతినిధి:**

సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ యువ ఎమ్మెల్యే లాస్య నందిత అకాల మృతి మృతి, తన పార్థవదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన బిఆర్ఎస్ అధినేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసి సంతాపం తెలిపారు. లాస్య నందిత పాడే మోస్తున్న టిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి. గతేడాది ఫిబ్రవరిలో కంటోన్మెంట్ సీనియర్ ఎమ్మెల్యే అయిన తన తండ్రి సాయన్న మృతి నుండి ఇంకా కోలుకొక ముందే లాస్య మృత్యువాత పడటం ఎంతో బాధ కలిగిస్తుందన్నారు. ప్రజా సేవలో సాయన్న వారసత్వాన్ని కొనసాగిస్తూ కంటోన్మెంట్ ప్రజల మన్ననలు పొందిన లాస్య నందిత ఆకస్మిక మరణం అత్యంత బాధాకరమన్నారు. పిన్న వయసులోనే ఎమ్మెల్యే గా గెలిచి రాజకీయంగా ఎదుగు తున్న లాస్యను రోడ్డు ప్రమాద రూపంలో మృత్యువు కబలించడం దురదృష్ట కరమన్నారు. వారి కుటుంబా నికి పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఆమె మరణం కంటోన్మెంట్ ప్రజలకు బీఆర్ ఎస్ పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. ఆమె మృతికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనో ధైర్యాన్ని ప్రసాదించాలని వారు కోరారు.



Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, Printed at Spoorthi Publication, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Published at H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Editor : Mathangi Guruvaiah, email: akshithatelugudaily@gmail.com, Cell: 9000556444 * RNI NO.APTEL/2011/37073

నగరాలకు దీటుగా కోదాడ పట్టణాన్ని అభివృద్ధి చేస్తా



వార్త 6లో

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# తెలంగాణ దిక్సూచి

శనివారం, 24 ఫిబ్రవరి 2024 పేజీలు : 8



వార్త 2లో

## లక్ష్య సాధన దిశగా కృషి చేయాలి

పరీక్షల లక్ష్యంతో పాటు జీవిత లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి

కలెక్టర్ హరిచందన

## అభ్యర్థుల వ్యయాన్ని పక్కాగా లెక్కించాలి



**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

పార్లమెంట్ ఎన్నికల వ్యయ నిర్వహణ కమిటీ సభ్యులకు శిక్షణా తరగతులను నిర్వహిస్తున్న ఎన్నికల ఎక్స్ పెండించర్ అండ్ మానిటరింగ్ నోడల్ అధికారి , జిల్లా కోపరిటివ్ ఆఫీసర్ కిరణ్ కుమార్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ ఆవరణలో ఉన్న ఉదయాదిత్య భవన్‌లో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ వ్యయ పరిశీల కులకుల బృందాలు, ఎంసీఎంసీ కమిటీ సభ్యులకు ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల వ్య యాన్ని ఎలా లెక్క కట్టాలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన...మిగతా 2లో



## ప్రసన్న రాణి కలిసిన కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్

వార్త 8లో



## ఘనంగా అభయాంజనేయ స్వామి దేవాలయ వార్షికోత్సవం

వార్త 8లో




## ఐదేళ్ల పిల్లలందరికి చుక్కలు

కలెక్టర్ హరి చందన

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

చిన్న పిల్లలు పోలియో వ్యాధిబారిన పడకుండా మార్చి 3 న నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమంలో 5 సంవత్సరాలలో పు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన కోరారుశుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో పల్స్ పోలియో కార్యక్రమ నిర్వహణపై ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి ట్రాస్క్ ఫోర్స్ సమావేశంలో ఆమె మాట్లాడుతూ మార్చి 3 న ప్రత్యేకంగా ఏర్పాటు చేసే పోలియో కేంద్రాలలో 5 సంవత్సరాలలో పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని, 3 వ తేదీ ఏదైనా కారణం చేత చుక్కలు వేయించుకోలేని వారికి 4,5 తేదీలలో ఇల్లిల్లు తిరిగి పోలియో బృందాలు పోలియో చుక్కలు వేస్తాయని తెలిపారు. ...మిగతా 2లో



## ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించాలి

వార్త 8లో



## సమ్మక్క-సారలమ్మలకు ప్రత్యేక పూజలు

వార్త 2లో

# లక్ష్య సాధన దిశగా కృషి చేయాలి

## పరీక్షల లక్ష్యంతో పాటు జీవిత లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి

### కలెక్టర్ హరి చందన







**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

జీవితంలో నిర్దేశించుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు ప్రతి ఒక్కరూ అంకితభావంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన అన్నారు. ముఖ్యంగా విద్యార్థులు పరీక్షల లక్ష్యంతో పాటు, జీవిత లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని సూచించారు. శుక్రవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని గిరిజన బాలుర సంక్షేమ వసతి గృహంలో గట్టుప్పల, మర్రి గూడెం, ఐటిపాముల ,నల్గొండ ల గిరిజన బాలుర వసతి గృహ విద్యార్థులకు ఉద్దేశించి ఏర్పాటుచేసిన పదవ తరగతి ప్రేరణ తరగతులకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులకు స్ఫూర్తి నింపుతూ ప్రతి విద్యార్థి తన బలాన్ని, బలహీనతలను విశ్లేషణ చేసుకోవాలని, పరీక్షలలో మార్కులను ఎలా పెంచుకోవాలో ఆలోచించాలని చెప్పారు. పదవ తరగతి పరీక్షలకు ఇంకా ఒక నెల సమయం ఉన్నందున సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి విద్యార్థి తన సామర్థ్యం తో పాటు ,సబ్జెక్టు విషయాన్ని సైతం అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఇందుకుగాను ఏ విషయంలో వెనకబడి ఉన్నారో దాన్ని ఎలా అభివృద్ధి చేసుకోవాలో దృష్టి సారించి ఎవరికి వారే విశ్లేషణ చేసుకుంటే అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చని సూచించారు. విద్యార్థులు జీవిత లక్ష్యంతో పాటు, పరీక్షల లక్ష్యాన్ని సైతం నిర్దేశించుకుని ముందుకు సాగాల్సిందిగా పిలుపుని చ్చారు. అంతేకాక విద్యార్థులు ఒకరికొకరు తాము నేర్చుకున్న విషయాలను పరస్పరం చర్చించుకోవా లని, చదివే నైపుణ్యాలను పెంపొందించుకోవాలని, గుర్తుంచుకునే నైపుణ్యాల పై దృష్టి సారించాలని, కష్టపడి చదవాలని ,ఏదైనా సమస్య వస్తే వెనకడుగు వేయవద్దని, భయపడవద్దని, వార్తాపత్రికలను చదవడం అలవాటుగా చేసుకోవాలని, జనరల్ నాలెడ్జి పెంచుకోవడానికి కృషి చేయాలని చెప్పారు. ఎవరికి వారు ఏం కావాలో వారే నిర్ణయించుకోవాలని, ఒకసారి జీవితంలో అనుకున్నది సాధిస్తే తక్కినవన్నీ వాటంత అవే సమకూరుతాయని అన్నారు. ఈ సందర్భంగా వసతిగృహంలో ఆమె మొక్కను నాటారు. హౌసింగ్ పిడి, ఇన్చార్జి డిటిడబ్ల్యూ రాజ్ కుమార్, ఎటిడబ్ల్యూఓ లక్ష్మారెడ్డి, హాస్టల్లో వెల్ఫేర్ అధికారి రామకృష్ణ, ఐటిపాముల ప్రిన్సిపల్ హనుమాక్షి తదితరులు ఉన్నారు.

# సమ్మక్క- సారలమ్మలకు ప్రత్యేక పూజలు

## సమ్మక్క- సారలమ్మ తల్లులను దర్శించుకున్న ఎంపీ రవిచంద్ర

**మేడారం, అక్షిత ప్రతినిధి :**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర సమ్మక్క-సారలమ్మ మహాజాతరకు విచ్చేసి అమ్మవార్లను దర్శించుకున్నారు. అమ్మవార్లు గద్దెలపై కొలువైన శుక్రవారం ఎంపీ రవిచంద్ర తన కుటుంబ సభ్యులు, బంధువులు, సన్నిహితులు, అనుచరులు శ్రేయోభిలాషులు, అభిమానులతో కలిసి దర్శనం చేసుకున్నారు. ఎంపీ వద్దిరాజు సమ్మక్క-సారలమ్మ ఆలయం సర్వతోముఖాభివృద్ధిలో భాగస్వామ్యులై శాశ్వత దాతగా, ప్రభుత్వం ప్రకటించిన కమిటీ సభ్యులుగా అమ్మవార్ల సేవకు అంకితభావంతో ముందుకు సాగుతుండడం తెలిసిందే. ఎంపీ వద్దిరాజు విచ్చేసిన సందర్భంగా దేవాదాయ,ధర్మాదాయ శాఖ అధికారులు,ఆలయ కమిటీ ఛైర్మన్, సభ్యులు ఆయన, వారి కుటుంబ కుటుంబ సభ్యులకు కండువాలు కప్పి ఘన స్వాగతం పలికారు. ఎంపీ రవిచంద్ర,వారి కుటుంబ సభ్యులు సమ్మక్క-సారలమ్మ తల్లులకు నిలువెత్తు బంగారాన్ని (బెల్లం)సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే, బంగారం ముద్దలను నెత్తిమీద పెట్టుకుని గద్దెల చుట్టు ప్రదక్షణ చేశారు. దేశ ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని ఎంపీ రవిచంద్ర, వారి కుటుంబ సభ్యులు అమ్మవార్లను వేడుకున్నారు. ఎంపీ రవిచంద్ర-విజయలక్ష్మీ, వద్దిరాజు కిషన్-శశిరేఖ, వద్దిరాజు దేవేందర్ -ఇందిరమ్మ, వద్దిరాజు వెంకటేశ్వర్లు-ఉమా మహేశ్వరి, వద్దిరాజు మోహన్-వాసవి, వద్దిరాజు పెద్ద వెంకటేశ్వర్లు,వద్దిరాజు శ్రీనివాస్ -శిల్ప, వద్దిరాజు సాయి నిఖిల్ చంద్ర-అనీల, వద్దిరాజు నాగరాజు -అర్చిత, వద్దిరాజు ప్రీతమ్, వద్దిరాజు గిరినందన్, డాక్టర్ జేఎన్ వెంకట్-సునీత, బొరిగం విజయ్-మాధవి,సుశ్రుత్,సాన్విత్,సహశ్రిక, సమర్థ్ లు అమ్మవార్లను



దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు వెంట సన్నిహితులు పూల రవీందర్,సర్దార్ పుట్టం పురుషోత్తం రావు,రౌతు కనకయ్య,ఆకుల రజిత్,ఆకుతోట ఆదినారాయణ,మరికల్ పోత సుధీర్ కుమార్, నాడెం శాంతికుమార్,శీలంశెట్టి వీరభద్రం, చామకూరి వెంకటనారాయణ, జెన్నాయికోడే జగన్మోహన్, సమీప బంధువులు ఉన్నారు. కాగా,వేం యాకూబ్ రెడ్డి విందు, వద్దిరాజు శ్రీనివాస్ అమ్మవార్ల దర్శన ఏర్పాట్లను దగ్గర ఉండి పర్యవేక్షించారు.

# అభ్యర్థుల వ్యయాన్ని పక్కాగా లెక్కించాలి



(మొదటి పేజీ తరువాయి)

కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా చెక్ పోస్ట్ ల వద్ద ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం తనిఖీలు నిర్వహించడం బ్యాంకుల ద్వారా మొత్తాలు దొరికిన సమయంలో తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. అంతేకాక ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల వ్యయానికి సంబందించిన రిజిస్టర్ల నిర్వహణ, ఇన్కమ్ టాక్స్, కమర్షియల్ టాక్స్, కోపరేటివ్, లీడ్ బ్యాంక్, ఎక్సైజ్, ట్రాన్స్కో, పోలీస్, కోపరేటివ్, ట్రెజరీ, ప్లానింగ్ అధికారులతో కలసి పని చేయాలన్నారు. ఎన్నికల విధులలో భాగంగా విఎస్టి, ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి, ఎం సి సి, వి ఎస్ టి, తదితర కమిటీలు పనిచేస్తా యన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారి యు. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ) విధులు బాధ్యతలు, వ్యయ నిర్వహణ ప్రకటనలు జారీ అనుమతులు ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రసారమయ్యే న్యూస్ తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఎన్నికల శిక్షణ నోడల్ ఆఫీసర్, వ్యవసాయ శాఖ జెడి శ్రవణ్ కుమార్, ఎన్ఐసి అధికారి గణపతి రావు, ఎంసీఎంసి సభ్యులు శేషాచార్యు లు, మాస్టర్ ట్రైనర్ తరాల పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఐదేళ్ల పిల్లలందరికి చుక్కలు

(మొదటి పేజీ తరువాయి)

నల్గొండ జిల్లాలో సుమారు లక్ష 54 వేల 895 మంది 5 సంవత్సరాలలోపు చిన్నారులు ఉన్నారని, వారందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయాలని ఆదేశించారు. తల్లిదండ్రులు సైతం పిల్లలు పోలియో బారిన పడి వికలాంగులు కాకుండా తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలన్నారు. పోలియో చుక్కలు వేసేందుకు గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో 1070 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతున్నదని, అలాగే 4280 పల్స్ పోలియో బృందాలను నియమించామని, 107 మంది సూపర్వైజర్లను నియమించడం జరిగిందని తెలిపారు. ప్రత్యేకించి పట్టణ ప్రాంతంలోని పల్స్ పోలియో బృందాలు మురికివాడ పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని అలాగే ప్రాంతాల నుండి వచ్చిన వారికి, రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, ఫ్యాక్టరీల లో పని చేసే వారి పిల్లలు, ఇతర చోట్ల పని చేసే వారి 5 సంవత్సరాలలో పిల్లలందరికీ పోలియో



చుక్కలు వేయాలని ఆదేశించారు. ఈ సమావేశానికి డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ వేణుగోపాల్ , జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ జమీర్, సర్వేలేన్స్ మెడికల్ అధికారి డాక్టర్ ప్రశాంత్, జిల్లా టాస్కోర్స్ కమిటీ సభ్యులు హాజరయ్యారు.

# - సర్కార్ బడుల్లో కరువైన మరుగుదొడ్లు కథనం

# అక్షిత జాతీయ దినపత్రిక న్యూస్...... ఎఫెక్ట్


People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
23 Feb 2024 - Page 11

## సర్కార్ బడుల్లో కరువైన మరుగుదొడ్లు

- ఎవ్వరికీ పట్టని విద్యార్థుల గోస
- ప్రభుత్వాలు మారుతున్నా... మారని పాఠశాలలు..?
- రామన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అరకొరా వసతులు
- - పట్టించుకోండి సారో.....అంటున్న విద్యార్థులు

- అక్షిత జాతీయ దినపత్రిక న్యూస్ కథనానికి స్పందించిన జిల్లా అధికారులు



- పాఠశాలను పరిశీలించిన డిఈవో నారాయణ రెడ్డి
- పాఠశాల సమస్యల పరిష్కారం చేస్తానని హామీ

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పలు రకాల సమస్యలు, సరైన వసతులు లేక విద్యార్ధులు పడుతున్న ఇబ్బందుల విషయంలో శుక్రవారం ప్రచురించిన కథనానికి భువనగిరి జిల్లా విద్యాధికారి నారాయణ రెడ్డి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పాఠశాలలో ఎదుర్కొంటున్న ఇబ్బందులు స్వయంగా అడిగి తెలుసుకుని, ఉన్న సమస్యల పరిష్కారం చేయడానికి చర్యలు తీసుకుంటామని, రామన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రహరీ గోడ నిర్మాణం, మరుగుదొడ్ల నిర్మాణం, శిధిలవస్థలో ఉన్న బిల్డింగ్ తీసివేత పనులకి ఒకటి రెండు రోజుల్లో ఇంజనీర్ వాళ్ళు వచ్చి ఎస్టీమెషన్ వేసి, అనంతరం పనులు పూర్తి చేయిస్తామని తెలిపారు.

# వన దేవతలను దర్శించుకున్న, దేవ భూషణం.



**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ లోని సమ్మక్క సారలమ్మ అమ్మవార్ల జాతరలో ప్రత్యేక పూజలు నిర్వహించిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు దేవ భూషణం. చుట్టుపక్కల కాలనీవాసులు పెద్ద సంఖ్యలో వచ్చి గురువారం అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం దేవ భూషణం మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తన సహాయ సహకారాలు అందజేస్తానని అన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,కాలనీవాసులు, మహిళలు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని సమ్మక్క సారలమ్మ ఆశీర్వాదం తీసుకున్నారు.

# విద్యుత్ శాఖ స్టోరులలో పని చేసే వారికి ఉద్యోగ భద్రత కల్పించాలి ..మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

విద్యుత్ శాఖ స్టోరుల్లో పని చేస్తున్న కార్మికులను క్రమంబద్ధికరణ గాని ఆర్టీజన్ కార్మికులుగా నైనా గుర్తించాలని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు సమర్పించిన వినతిపత్రంలో కోరారు. శుక్రవారం హైదరాబాద్ లో ఆయనను కలిసి టీఎస్ ట్రాన్సకో, టిఎస్ పిడిసిఎల్ లలో పనిచేస్తున్న వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఆయన వెంట సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు టీవీరారెడ్డి, అవాజ్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు ఎండి. అంజద్ లున్నారు.





# అత్యధిక స్థానాల గెలుపు లక్ష్యం



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

అత్యధిక పార్లమెంట్ స్థానాల్లో గెలుపే లక్ష్యంగా విజయ్ సంకల్ప యాత్ర నిర్వహిస్తున్నామని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నూకల నర్సింహారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక బృందావన్ గార్డెన్స్ లో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని 17 పార్లమెంట్ స్థానాల్లో గెలిచేందుకు ప్రజల వద్దకు వెళ్ళడానికే సంకల్ప యాత్రను 17 పార్లమెంట్ స్థానాలను 5 క్లస్టర్స్ గా విభజించి యాత్ర నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గంలో కేంద్ర పర్యాటక శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి రూపాల నెత్రుత్వంలో యాత్ర ఇ నెల 28, 29, మర్చి ఒకటిన కొనసాగుతుందని ఆయన అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నకల్లో ఎన్డియే 400స్థానాలు, బిజెపి స్వంతంగా 370 స్థానాలను కైవసం చేసుకునేందుకు ప్రతి కార్యకర్త కష్ట పడ నున్నారని ఆయన అన్నారు. తెలంగాణలో 10 నుండి 12 స్థానాల్లో గెలుస్తామని ఆయన అన్నారు. అసెంబ్లీ ఎన్నికలలో ఓటింగ్ శాతం పెరిగిందని పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి ఓటు వేస్తామని ప్రజలు అన్నారని, సర్వేలు మాకు అనుకూలంగా ఉన్నాయని గెలుపు తధ్యమన్నారు. భారత్ విశ్వగురు కావాలంటే తిరిగి మోడీ అధికారంలోకి రావాలన్నారు. తోలుత యాత్ర విజయవంతం చేసేందుకు చర్యలపై సన్నాహాక సమావేశం నిర్వహించారు. రాష్ట్ర మహిళ మోర్చా ఉపాధక్షులుగా నియామతులైన కొండేటి సరిత, ఎస్సి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఎడ్ల రమేష్ లను రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాధినేని శ్రీనివాస్, నర్సింహారెడ్డిలు సన్మానించారు. సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి సాంబయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు బంటు సైదులు, రేపాల పురుషోత్తంరెడ్డి, కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు కె. అశోక్ రెడ్డి, కె. హన్మంతరెడ్డి, వనం మదన్ మోహన్, జానకిరాంరెడ్డి, రాంచంద్రారెడ్డి, పులి విద్యాసాగర్, ఏమ్మార్పిఎస్ నాయకులు కొండలు, శీనులు పాల్గొన్నారు.



# శ్రీరంగాపురం పెద్దవాగు నిర్మాణానికి కృషి చేస్తా...ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి




**కోదాడ అక్షిత ప్రతినిధి**



కోదాడ పట్టణ పరిధిలోని శ్రీరంగాపురం గ్రామంలో వర్షాకాలంలో ఊరు మధ్యలో పోయే పెద్ద వాగు వరద వల్ల గ్రామ ప్రజలు గతంలో ఎన్నో సమస్యలు ఎదుర్కున్నారని గతంలో మంజూరై నిధులు రాక నిర్మాణ పనులు ఆగిపోయాయని ఎమ్మెల్యే కి గ్రామ ప్రజలు తమ గోడు వివరించారు నిధులు కేటాయించి పెద్దవాగును మరమ్మతులు చేపట్టాలని వారు ఎమ్మెల్యేను కోరగా స్పందించిన ఎమ్మెల్యే తప్పకు ండా నిధులు కేటాయించి వాగు నిర్మాణ పనులు చేపిస్తానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు వార్డ్ కౌన్సిలర్ కందుల చంద్రశేఖర్ వెంక టరెడ్డి చిత్తలూరి శివయ్య రాము వెంకటేశ్వర్లు ఎస్కే సైదా పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం

**నాంపల్లి, అక్షిత న్యూస్:**



మండలంలోని పెద్దాపురం గ్రామంలో ఇటీవల ప్రమాదానికి గురై మరణించిన కోరే మహేష్(23) క 10.000 వేలు అలాగే అనారోగ్యంతో మరణించిన పందుల శీను కుటుంబా నికి ఐదువేల రూపాయలను మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశం మేరకు కాంగ్రెస్ మండల నాయకులు పూల వెంకటయ్య అందజేశారు. ఈ సందర్భంగా పెద్దాపురం గ్రామం కాంగ్రెస్ నాయకులు బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందజేసి మృతులకు నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పల్లె లింగయ్య, మేకల లక్ష్మీనారాయణ మేకల గోపాల్ కోట నరసింహ మేకల యాదయ్య ఎదుల ప్రశాంత్ పల్లె యాదయ్య సుదనబోయిన రామస్వామి ఎదుల రాకేష్ ఎద్దుల గోపాల్ బొమ్ము ఆంజనేయులు పల్లె రమేష్ బాధిత కుటుంబాలు తదితరులు పాల్గొన్నారు.

# రామాలయం పునర్నిర్మాణ విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి కొనసాగుతున్న విరాళాలు.

**కోదాడ అక్షిత ప్రతినిధి**

పట్టణంలోని కోదండ రామాలయం పునర్నిర్మాణం మార్చ్ 20న విగ్రహాల ప్రతిష్ట మహోత్సవం జరగనున్న నేపద్యంలో పట్టణానికి చెందిన పలువురు భక్తులు కుల మతాలకతీతంగా తమ భాగస్వామ్యం దేవాలయ ప్రతిష్ట కార్యక్రమంలో ఉండాలని ఆశిస్తూ విరాళాలను అందజేస్తున్నారు పట్టడానికి చెందిన చెరుకూరి ప్రభాకర్ రావు ఐదు లక్షలు దంతాల నాగయ్య రెండు లక్షలు కల్లూరు సత్యనారాయణ రెండు లక్షలు సుతారి వెంకయ్య కుమార్తె రూ రెండు లక్షలుఅమరనాయుని వేదాంత రావు ప్రేమ్ కరణ్ రెడ్డి లు లక్ష రూపాయలు పశ్య నవీన్ రెడ్డి లక్ష రూపాయలు చింతల వీరయ్య లక్ష రూపాయలు డాక్టర్ సుబ్బారావు లక్ష రూపాయలు డాక్టర్ రామారావు లక్ష రూపాయలు ఏర్నేని వెంకటరత్నం బాబు లక్ష రూపాయలు పోటు వెంకటేశ్వరరావు లక్ష రూపాయలు మోత్కూరి నాగాచారి లక్ష రూపాయలు రంగిశెట్టి వెంకటప్పయ్య లక్ష రూపాయలను కేతిరెడ్డి అమృత రెడ్డి లక్ష రూపాయలను విగ్రహ ప్రతిష్ట నిర్వాహన కమిటీ వారికి అందజేశారు వీరితోపాటు పలువురు 50 వేలు 25వే లను విరాళంగా అందజేశారు.



# చెరువులు నాళాలు కబ్జాలు చేస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు....

## రంగాధముని చెరువు నాలాను పరిశీలించిన కాంగ్రెస్ శ్రేణులు...



**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

కూకట్ పల్లి నియోజకవర్గం లో చెరువులు నాళాలు కబ్జాలకు గురవుతున్నాయని కబ్జా రావులపై కఠిన చర్యలు తీసుకుంటామని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ హెచ్చరించారు. శుక్రవారం కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి బండి రమేష్ రంగదాముని చెరువు నాలా ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూకట్పల్లి నియోజకవర్గం లోని చేరువులు కబ్జాకు గురై అన్యాక్రాంతమవుతున్నాయని, గతపాలకుల నిర్లక్ష్యం, అధికారుల నిర్లక్ష్యం వలన బఫర్ జోన్, ఎఫ్ టి ఎల్ లలో ఆక్రమణలు చోటుచేసుకున్నాయన్నారు. నాలాలను కబ్జా చేయడం వలన వర్షాకాలం వచ్చినప్పుడు వరదలు రావడంతో ఇండ్లలోకి నిరుచేరి ప్రజలు అష్టకష్టాలు పడాల్సిన పరిస్థితిలో నెలకొన్నయని అన్నారు. నాలాలను చెరువులను కబ్జాలు చేస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని అధికారులను హెచ్చరించారు. కూకట్పల్లి లోని రంగాధముని చెరువు నాలాను ఎన్ఫోర్స్మెంట్, జి హెచ్ ఎం సి అసిస్టెంట్ సిటీ ప్లానర్ సమక్షంలో పరిశీలించగా అక్కడి నాల యొక్క శాశ్వత ప్రవాహం నుండి మల్లించి కొంతమంది బడా వ్యక్తులు, ఏమమీ స్వాన్ లేక్ బిల్డర్స్ నాలపై శాశ్వత కట్టడాలను నిర్మించి కబ్జా చేసారని బండి రమేష్ అన్నారు. కూకట్పల్లి నియోజకవర్గం లోని బాలాజినగర్ డివిజన్ రంగాధముని చెరువు నాలను పరిశీలించి రంగధాముని గుడికి సంబంధించిన స్థలం కూడా కబ్జాకు గురైందని త్వరలోనే వాటిని బయటకు తీస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ నాయకుడు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, ఏ.బ్లాక్ అధ్యక్షులు తూము వేణు,బి. బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజపుట్, శేరి సతీష్ రెడ్డి, కే దినేష్ కుమార్, సాదు ప్రతాప్ రెడ్డి, రఘు, సునీల్ యాదవ్, మేకల రమేష్, కుక్కల రమేష్, చూను పాష,నయీామ్, అల్లావుద్దీన్, ఖాజా, అమీర్, మోసిన్, జీషన్, ఇరఫన్, మొహమ్మద్ అక్బర్,మహిళా నాయకురాళ్లు, పుష్పా రెడ్డి, రేష్మ, కృష్ణవేణి, జ్యోతి, కల్పనా, పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మకు మొక్కులు చెల్లించుకున్న మాజీ సర్పంచ్....

జనగామ, అక్షిత ప్రతినిధి:
జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం పడమటి కేశపూర్ మాజీ సర్పంచ్ గిద్దల రమేష్ దంపతులు కుటుంబ సమేతంగా రాజపేట మండలం కుర్రారం, బూరుగుపల్లి మినీ మేడారం సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు చెల్లించారు. అనంతరం వారు ప్రజలందరినీ సల్లంగా చూడు తల్లి అని వేడుకున్నారు. తెలంగాణలో కుంభమేళగా మేడారం సమ్మక్క సారలమ్మ తల్లులను ప్రజలు దర్శించుకుంటారని, ఆ అమ్మవారిని మినీ మేడారమైన బూరుగుపల్లి నుండి దర్శించుకోవడం జరిగిందని ఆ తల్లి దయ అందరిపై ఉండాలని కోరుకుంటున్నా అని తెలియజేశారు.



# గ్యాస్ సిబ్బంది పై చర్యలు తీసుకోవాలి

**అక్షిత, చిట్యాల**




గ్యాస్ సిలిండర్ల తూకంలో అవకతవకలకు పాల్పడుతున్న చిట్యాల పట్టణ కేంద్రంలోని %న్యూ%గ్యాస్ ఏజెన్సీ యాజమాన్యం మరియు సిబ్బందిపై తగిన చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు. చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన కూరాకుల లక్ష్మి ఇటీవల గ్యాస్ బుక్ చేసుకుంది. సిబ్బంది వచ్చి నూతన గ్యాస్ సిలిండర్ ఇచ్చి వెళ్లారు. అయితే సిలిండర్లో 14 కేజీల గ్యాస్ ఉండాల్సి ఉండగా కేవలం రెండు కేజీలు మాత్రమే గ్యాస్ ఉండి మిగతాదంతా నీళ్లు ఉందని ఆరోపిస్తున్నారు. ఇట్టి విషయాన్ని సంబంధిత శ్రీ బాలాజీ గ్యాస్ ఏజెన్సీ సిబ్బందికి ఫోన్ ద్వారా తెలియజేసినప్పటికీ సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తూ పట్టించుకోవడం లేదన్నారు. ప్రస్తుతం నూతన సిలిండర్కు 1020 రూపాయలు తీసుకుంటున్నప్పటికి సిలిండర్ను తూకం వేసి వినియోగదారులకు ఇవ్వడం లేదని ఆరోపిస్తున్నారు. ఈ విషయం పై వెలిమినెడు ఎంపిటిసి దేశబోయిన స్వరూప నరసింహ శుక్రవారం స్పందిస్తూ సంబంధిత బాలాజీ ఏజెన్సీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని విలేకరులను కోరారు..

# విద్యుత్ ఉద్యోగుల సమావేశం

## "రాష్ట్ర పవర్ ఇంజినీర్స్ సంఘం ప్రధాన కార్యదర్శి పరికి సదానందం ను పార్లమెంట్ కు పంపిద్దాం



**వరంగల్, అక్షిత బ్యూరో:**

తెలంగాణ ఎలక్ట్రిసిటీ అన్ని ఉద్యోగ సంఘాల బాధ్యులు హనుమకొండ లోని ఆఫీసర్స్ క్లబ్ లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో ఉద్యోగుల సంఘం రాష్ట్ర పవర్ ఇంజినీర్స్ సంఘం ప్రధాన కార్యదర్శి పరికి సదానందం అధ్యక్షతన జరిగింది. అన్ని సంఘాల నాయకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. 6500 మందికి పైగా ఉన్న ఈ సంఘాల నాయకులు ఈ సందర్భంగా పైడిపల్లి గ్రామం నుంచి మొదటి ఇంజనీర్ గా ఉద్యోగం సంపాదించి ఏఈగా తన ఉద్యోగ ప్రస్థానం ప్రారంభించి సదానందం ఏడీఈ గా జెన్కో లోఎదిగి రాష్ట్ర ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తూ అనేక సేవా కార్యక్రమాలు ఉద్యోగుల హక్కుల తో పాటు పేద విద్యార్థుల సహాయార్థం కార్యక్రమాలు నిర్వహిస్తూ పేద ప్రజల మన్ననలు పొందుతున్నారు. గతంలో భూపాలపల్లిలో అనేక సంవత్సరాలు పనిచేసినటువంటి అనుభవం ప్రజాప్రతినిధులతో తనకున్న సాహిత్యం పేదలకు సేవచేసే మంచి హృదయం కలిగి ఉన్నటువంటి సదానందం నేడు వరంగల్ పార్లమెంట్ సభ్యునిగా పోటీ చేసేందుకు ఉద్యోగులు ఉద్యోగ సంఘాల నుంచి ఒత్తిడి వస్తున్న కారణంగా అనేకమంది విద్యుత్ ఉద్యోగులు, ఇంజనీర్లు తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాత్ర పోషించినటువంటి సందర్భం ఈ సందర్భంలో తెలంగాణలో ఆశావాహులు ఇప్పటికే 22 మంది పోటీ పడుతున్నట్లు అందులో మాదిగ సామాజిక వర్గానికి చెందిన పరికి సదానందం కు ఎక్కువ అవకాశాలున్నట్లు వరంగల్ పార్లమెంట్ పరిధిలో 7 నియోజకవర్గాల్లో భూపాలపల్లి వరంగల్ తూర్పు పశ్చిమ పరకాల భూపాలపల్లి వంటి నియోజకవర్గం ఉండడం తనకు ఎంతో మద్దతు ఉన్నట్లు మాదిగ సామాజిక వర్గం తను వివాహం చేసుకున్న రజక సామాజిక వర్గానికి చెందిన తన భాగస్వామి సామాజిక వర్గం కూడా తనకు కలిసి రావడం అలాగే కిందిస్థాయి ఉద్యోగుల పట్ల తనకు ఎంతో విశ్వాసం తన సామాజిక వర్గానికి చెందిన ఓటర్లు ఎక్కువ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం లో ఉండడం తనకు లబ్ధి చేగురుతుందని ఉద్యోగ సంఘాలు గుర్తు చేశారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి తనకున్న సన్నిహిత సంబంధాల కారణంగా గెలుపు పేరును పరిశీలించి ఖరారు చేసే యోచన లో అవకాశాలు ఎక్కువ ఉన్నట్లు ఉద్యోగులు తమ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. అధిష్టానం తన పేరు పరిగణలోకి తీసుకుని షార్ట్ లిస్ట్ ప్రిపేర్ చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.



# ఎమ్మెల్యే లాస్య నందిత మృతి బీఆర్ఎస్ కు తీరని లోటు

## -ఎమ్మెల్యే మృతికి ఎంపీ నామ సంతాపం

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**



సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ యువ ఎమ్మెల్యే లాస్య నందిత అకాల మృతి మృతి పట్ల బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు శు క్రవారం ఒక ప్రకటనలో తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసి సంతాపం తెలిపారు. గతేడాది ఫిబ్రవరిలో కంటోన్మెంట్ సీనియర్ ఎమ్మెల్యే అయిన తన తండ్రి సాయన్న మృతి నుండి ఇంకా కోలుకొక ముందే లాస్య మృత్యువాత పడటం ఎంతో బాధ కలిగిస్తుందన్నారు. ప్రజా సేవలో సాయన్న వారసత్వాన్ని కొనసాగిస్తూ కంటోన్మెంట్ ప్రజల మన్ననలు పొందిన లాస్య నందిత ఆకస్మిక మరణం అత్యంత బాధాకరమన్నారు. పిన్న వయసులోనే ఎమ్మెల్యే గా గెలిచి రాజకీయంగా ఎదుగు తున్న లాస్యను రోడ్డు ప్రమాద రూపంలో మృత్యువు కబలించడం దురదృష్ట కరమన్నారు. వారి కుటుంబా నికి పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఆమె మరణం కంటోన్మెంట్ ప్రజలకు బీఆర్ ఎస్ పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. ఆమె మృతికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనో ధైర్యాన్ని ప్రసాదించాలని నామ ప్రార్థించి భరోసా ఇచ్చారు.

# విజయ సంకల్ప యాత్ర పోస్టర్ రిలీజ్ చేసిన బిజెపి నాయకులు.

**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

కలిసి కదులుదాం మరోసారి ప్రధానిగా నరేంద్ర మోడీ ని గెలిపిద్దాం అనే లక్ష్యంతో బిజెపి తెలంగాణ నిర్వహిస్తున్న విజయసంకల్పయాత్ర లో భాగంగా భాగ్యలక్ష్మి క్లస్టర్ - మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గానికి ప్రవేశిస్తున్న సందర్భంగా కూకట్ పల్లి అసెంబ్లీ బిజెపి నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించిన మేడ్చల్ జిల్లా బిజెపి అధ్యక్షులు హరీష్ రెడ్డి. ఈ సమావేశంలో అసెంబ్లీ నాయకులతో విజయసంకల్పయాత్ర పై చర్చించి పోస్టర్ రిలీజ్ చేశారు. యాత్ర రూట్ మ్యాప్ ను స్థానిక బిజెపి నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సూర్యారావు, సూర్య ప్రకాష్ రావు, కౌన్సిల్ మెంబర్ సురేందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు శంకర్ రెడ్డి, జిల్లా సెక్రెటరీ సుగుణ చౌదరి, మూసాపేట్ కార్పొరేటర్ కె. మహేందర్, అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు,జిల్లా నాయకులు,డివిజన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



# శుభకరణ్ సింగ్ మృతికి కారకులైన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలి

## –జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్




**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

పంజాబ్ హర్యానా సరిహద్దుల్లో జరుగుతున్న రైతు ధర్నాలో శుభకరణ్ సింగ్ మృతిపై హత్య కేసు నమోదు చేయాలని జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు సంజీవరెడ్డి భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మోడీ వచ్చాక రైతుల జీవితాలు దుర్భరంగా మారాయని ఎప్పుడు చూసినా హర్యానా పంజాబ్ ఢిల్లీ సరిహద్దులలో రైతు ఆందోళనలే కనిపిస్తున్నాయని దీనికి కారణం కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరే నని ఇకనైనా చర్చల ద్వారా రైతుల సమస్యలను పరిష్కరించి ఆందోళనలను నిలిపివేయాలని కాల్పుల ఘటనలను పునరావృతం కాకుండా చూడాలని అన్నారు రైతు సమస్యలు పరిష్కరించాలని రైతులు పండించిన పంటలకు కనీసం మద్దతు ధరను కల్పించాలని వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పొద్దని రైతు సమస్యలు పరిష్కరించుకుంటే అక్కడ రైతులకు మద్దతుగా కిసాన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జిల్లాలో ఉద్యమాలు చేస్తామన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో రైతులు బిజెపికి తగిన బుద్ధి చెప్తారన్నారు. రాహుల్ గాంధీ నేతృత్వంలో ఈసారి కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వెంటనే స్వామినాథన్ కమిటీ సిఫారసులను అమలు చేస్తామని మోడీ ప్రభుత్వం గత పది సంవత్సరాల నుంచి రైతు వ్యతిరేక విధానాలు అవలంబించడం బాధాకరంగా ఉన్నదని శాంతియుతంగా ప్రజాస్వామ్య పద్ధతిలో ధర్నా చేస్తున్న రైతులపై కాల్పులు జరపడం డయ్యర్ దుశ్చర్య ను తలపింప చేస్తోందని అత్యంత కర్కశంగా జరిపిన కాల్పుల్లో మరణించిన శుభకరణ్ సింగ్ కుటుంబాన్ని ఆదుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొంటెముక్కల నాగేశ్వరరావు జిల్లా కిసాన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు బోడ తావూరియా నాయక్ చీమల దారి గోపి జిల్లా కిసాన్ కాంగ్రెస్ కార్యదర్శి సన్నీల్ల వెంకటేష్ జిల్లా కిసాన్ నాయకులు వి సైదుల్ నాయక్ వల్లపు శ్రీను యాదవ్ రాజశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నగరాలకు దీటుగా కోదాడ పట్టణాన్ని అభివృద్ధి చేస్తా






కోదాడ పెద్ద చెరువు అభివృద్ధి రూట్ మ్యాప్ ను పరిశీలిస్తున్న ఉత్తం పద్మావతి రెడ్డి

## సుమారు 50 కోట్లతో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే పద్మావతి శంకుస్థాపన.

**కోదాడ అక్షిత ప్రతినిధి**

కోదాడ పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తానని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి తెలిపారు. శుక్రవారం కోదాడ పట్టణ పరిధిలోని సుమారు 50 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనుల కార్యక్రమాలకు మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని. ప్రమీల తో కలిసి శంకుస్థాపన చేశారు. ముందుగా పట్టణంలోని విజయవాడ హైవేను అనుకొని దుర్గాపురం, కోమరమండ వై జంక్షన్ ల వద్ద స్వాగత ఆర్చి నిర్మాణ పనులకు, శ్రీరంగపురం, బాలాజీ నగర్ లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణానికి, ఖమ్మం క్రాస్ రోడ్ వద్ద కూడలి అభివృద్ధికి, చెరువు కట్ట సుందరీకరణకు , శ్రీమన్నారాయణ కాలనీలో అమృత్ 2.0 పథకం కింద త్రాగునీటి కొరకు అభివృద్ధి పనులకు శంకుస్థాపన పనులను ప్రారంభించారు. అనంతరం పట్టణంలోని 18 వ వార్డులో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులను, ఆరో వార్డులో నిర్మించిన సీసీ రోడ్డును , శ్రీమన్నారాయణ కాలనీలో నిర్మించిన పార్కు ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం నగరాలకు దీటుగా కోదాడ పట్టణాన్ని అభివృద్ధి చేస్తానని ఎన్ని నిధులైన తీసుకువచ్చి ఒక ప్రణాళిక ప్రకారం పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలోమాజీ ఎమ్మెల్యే వేనేపల్లి. చందర్ రావు,ఆర్డీవో సూర్యనారాయణ, డీఎంహెచ్వో, కోటాచలం,మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల.కోటేశ్వరరావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చింతకుంట్ల. లక్ష్మీనారాయణ రెడ్డి, వంగవీటి. రామారావు, పారసీతయ్య, కౌన్సిలర్లు కర్రీ. శివ, సుబ్బారావు,గంధం. యాదగిరి, షాబుద్దీన్, కట్టెబోయిన. జ్యోతి, శ్రీనివాస్ యాదవ్,సుశీల, రాజు, కోటిరెడ్డి, రమా,నిరంజన్ రెడ్డి,కందుల. చంద్రశేఖర్,పుల్లారెడ్డిడాక్టర్ సుబ్బారావు, పబ్బా. గీతదేవి కమిషనర్ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



# ఏసిపి శ్రీనివాసరావును కలిసిన. బొట్టు అనిల్ కుమార్.




**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

కూకట్ పల్లి అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ గా నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన ఎసిపి శ్రీనివాస్ రావు ను శుక్రవారం వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన బొట్టు అనిల్ కుమార్. ఈ సందర్భంగా బొట్టు అనిల్ కుమార్ మాట్లాడుతూ శాంతిభద్రతలు పరిరక్షణ నుంచే విషయంలో పోలీసుల బాధ్యత చాలా కీలకమన్నారు. కావున ప్రజలందరూ వారి విధులకు ఆటంకం కలిగించకుండా సహకరించాలన్నారు.

# కూకట్ పల్లి ఏసిపి కాపుగంటి శ్రీనివాసరావు కి అభినందనలు తెలిపిన దేవ భూషణం.



**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

కూకట్ పల్లి డివిజన్ ఏసిపిగా బాధ్యతలు చేపట్టిన కాపుగంటి శ్రీనివాస్ రావుని కూకట్ పల్లి, పాపారాయుడు నగర్,దినబందు కాలనీ కి చెందిన పలువురు నాయకులు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవ భూషణం,భాస్కర్ రెడ్డి, నరసింహారెడ్డి, భాస్కర్ రావు, రాములు,మిసా రాజు ఉన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ కి పల్లా కిరణ్ గుడ్ బై....?

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**



బీఆర్ఎస్ పార్టీ బిజెపితో పొత్తు పెట్టుకుంటారని వస్తున్న వార్తల నేపథ్యంలో ఖమ్మం జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి మాజీ సుడా డైరెక్టర్ మరియు ప్రముఖ సమాజ సేవకుడు పల్లా కిరణ్ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసే యోచనలో ఉన్నట్లు తెలుస్తుంది. ఖమ్మం నగరంలో పల్లా జాన్ రాములు కుమారుడిగా సమాజ సేవకులు గా మంచి పేరు ప్రఖ్యాతలు సాదించారు. ఖమ్మం నగరంలో 5-6 డివిజన్లలో మంచి పట్టుంది. మొన్న కార్పోరేషన్ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ యస్ పార్టీలో కీలక భూమిక పోషించారు. పల్లా కిరణ్ ఆశించిన స్థాయిలో గౌరవం దక్కలేదని ఆయన అభిమానులు గుసగుసలు. ప్రస్తుతం మతతత్వ పార్టీ బిజేపి తో బీఆర్ యస్ పార్టీ పొత్తు కు సై అంటున్న నేపథ్యంలో ఆ పార్టీని వీడేందుకు రంగం సిద్దం చేసుకున్నట్లు సమాచారం.

# బాధ్యత లేని పారమిత హాస్పిటల్ సిబ్బంది




**ఎల్బీనగర్, అక్షిత ప్రతినిధి**

ఎల్బీనగర్ కు చెందిన 10 సంత్సరాల చిన్నారి ప్రేమ్ కుమార్ అనే పది సంవత్సరాల బాబు కొత్తపేటలోని పారమిత హాస్పిటల్ లో చికిత్స కోసం వెళ్లగా ఒక ఇంజక్షన్ బదులు



ఇంకొక ఇంజక్షన్ ఇవ్వడం జరిగింది రియాక్షన్ రావడంతో తల్లిదండ్రులు వెరిఫై చేయగా వేరే ఇంజక్షన్ ఇచ్చారని తెలిసింది హాస్పిటల్ సిబ్బంది స్పందించకపోవడంతో ఈ విషయాన్ని బి జే వై ఎం నాయకులు శివ నేత దృష్టికి తీసుకువెళ్లగానే అతను వెంటనే స్పందించి బిజెపి ఎల్బీనగర్ ఓబీసీ మోర్చా కన్వీనర్ పోల్కం ప్రశాంత్ ముదిరాజ్ తో కలిసి హాస్పిటల్ వద్దకు వెళ్లి ఆందోళన నిర్వహిస్తు ఇలాంటి చర్యలకు పాల్పడే వారిని వెంటనే శిక్షించాలని భవిష్యత్తులో ఇలాంటి తప్పి దములు జరగకూడదని ఆందోళన నిర్వహించారు ఈ విషయం తెలుసుకున్న పరిమిత హాస్పిటల్ యాజమాన్యం చైర్మన్ దన్రాజ్ వెంటనే స్పందించి కారకులను ఉద్యోగం నుండి తీసేసి వారిపై చర్య తీసుకోవడం జరిగింది అలాగే బాబు ఆరోగ్య బాధ్యత పూర్తిగా తామే తీసుకుంటామని భవిష్యత్తులో ఇంకెప్పుడు జరగకుండా చూసుకుంటామని చేసేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రెఢీ టు సర్వ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు శంకర్ ,శ్రావణ్ , అఖిల్ ,కిరణ్ అంజనేలు, సంతోష్ , మనస్, శ్రిపల్, సుశాంత్, అమర్, సుభకర్,....!!

# హక్కులకై పోరాడుతున్న యువ రైతు హత్యకు బిజేపి బాధ్యత వహించాలి.

## రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**



కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని పండించిన పంటకు ప్రభుత్వం కనీస మద్దతు ధర ఇవ్వాలని,విద్యుత్ సవరణ చట్టం ఉపసంహరించుకోవాలని ,రైతాంగ సమస్యలు పరిష్కరించాలని డిల్లి సరిహద్దులో ప్రజాస్వామ్యయుతంగా ఉద్యమిస్తున్న రైతులపై కేంద్ర బిజేపి ప్రభుత్వం పైశాచిక దాడులు సరికావని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి అన్నారు. పత్రికా విలేకరులతో మాట్లాడుతూ డిల్లి రైతు పోరాటంలో భాగంగా పంజాబ్ సరిహద్దులో యువ రైతు శుభకరన్ సింఘ్ పై పోలీసు తుపాకీ తూటాలతో హత్య చేయడం పాశవిక చర్య అన్నారు. అన్నం పెట్టే రైతులపై నిర్బంధాలు మోపడం అప్రజాస్వామిక చర్య అన్నారు.పోరాడుతున్న రైతులతో చర్చలు చేసి సమస్యలు పరిష్కరించాలి కాలి ఇలా హత్యలు చెయడం ఫాసిజాన్ని తలపిస్తుందన్నారు. రైతు హత్యపై సమగ్రవిచారణ జరిపి హర్యాన ప్రభుత్వం బాద్యత వహించాలన్నారు. లేని పక్షంలో రైతు ఉద్యమం తీవ్ర స్పాయిలో కొనసాగుతుందన్నారు.

# నెంబర్ 2 ఉన్నత పాఠశాల లో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**సూర్యాపేట/అక్షిత ప్రతినిధి :**

విద్యార్థి, విద్యార్థినుల కోరిక మేరకు ఎంతో ఉత్సాహంగా నెంబర్ 2 ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో స్వపరిపాల దినోత్సవం ను ఘనంగా నిర్వహించామని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుఎం, ఉదయశ్రీ అన్నారు. నెంబర్ టు పాఠశాలలో ఉపాధ్యాయులు శ్రీరాములు, శ్రీనివాసరావుల ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవం లో పాఠశాలలో మొత్తం 260 మంది విద్యార్థులు ఉన్నారని స్వపరిపాలన దినోత్సవ కార్యక్రమంలో 76 మంది విద్యార్థులు పాల్గొన్నారని, ముఖ్యమంత్రిగా సాయి తేజ, విద్యా శాఖ మంత్రిగా పి,పావని, శాసనసభ్యులుగా పి,కార్తిక్, కలెక్టర్ గా నయూం జాయింట్ కలెక్టర్ గా అభితేజ్, ఆర్జేడి శ్రీలత, హెడ్మాస్టర్ జి, వంశీగా, డాక్టర్ గా వీక్షిత వ్యవహరించారని తెలిపారు. ఇందులో 49 టీచర్లు, వివిధ పోటీ పరీక్షల్లో తమ పాఠశాల




విద్యార్థులు ప్రతిభ చూపటం ఎంతో గర్వకారణంగా ఉందని తెలిపారు. విద్యార్థులు వివిధ హోదాల్లో నిర్వహించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించారు.ముఖ్యమంత్రిగా సాయి తేజ వేషధారణ కాన్వాయ్, భద్రత సిబ్బంది, వివిధ హోదాల్లో నిర్వహించిన స్వపరిపాలన దినోత్సం ఎంతో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సోమయ్య, నరేందర్, రషీద్, వెంకన్న, రమేష్, లక్ష్మీనారాయణ, కరుణాకర్, ఉపాధ్యాయునిలు లలిత, సుజాత, చైతన్య, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి తోనే సమగ్ర అభివృద్ధి...బీజేపీ శాసన సభ పక్ష నేత ఏ.మహేశ్వర్ రెడ్డి

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

విజయ సంకల్ప యాత్ర లో భాగంగా ఈరోజు శేరిలింగంపల్లి అసెంబ్లీ నానక్ రామ్ గూడ నుండి మియాపూర్ ఆల్విన్ కాలనీ చౌరస్తా వరకు జరిగిన రోడ్ షో మరియు హఫీజ్ పేట్ డివిజన్ ఆల్విన్ కాలనీలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో ముఖ్య అతిథిగా విచ్చేసిన శాసనసభా పక్ష నేత ఏ.మహేశ్వర్ రెడ్డి , చేవెళ్ల మాజీ పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, చేవెళ్ల పార్లమెంట్ ఇంఛార్జి మల్లారెడ్డి, ప్రబారి శ్రీనివాస్ ,అసెంబ్లీ కన్వీనర్ రాఘవేంద్ర రావు, కొరడాల నరేష్ , కసిరెడ్డి భాస్కర్ రెడ్డి , సురభి రవీంద్ర రావు ,ప్రభాకర్ యాదవ్, మహేష్ యాదవ్ , నవతారెడ్డి , సింధు రెడ్డి, బిందు, నరేందర్ రెడ్డి , మహేష్ యాదవ్, శ్రీధర్ గౌడ్, మరియు బీజేపీ శ్రేణులతో కలిసి పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,కంటేస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి దేశ వ్యాప్తంగా చేపట్టిన విజయ సంకల్ప యాత్రల్లో భాగంగా తెలంగాణ లో 5యాత్ర లు జరుగుతున్నాయని ఇందులో వేలాదిగా ప్రజలు, యువత, రైతులు తరలి వస్తున్నారని అన్నారు. దేశ అభివృద్ధి అణగారిన వర్గాల అభివృద్ధి మోడీ ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని ప్రజలు నమ్ముతున్నారని అన్నారు, మోడీ సంక్షేమ పథకాల పట్ల ప్రజల నుండి మంచి స్పందన ఉందని అన్నారు, గత ప్రభుత్వం చేసిన మోసాలు మళ్ళీ కాంగ్రెస్ చేసిన మోసాలు ప్రజలకు అవగాహనా ఉందని, ప్రజలు కుటుంబ పార్టీలను నమ్మరని, ప్రజలు రామరాజ్యం రావాలని కోరుకుంటున్నారని అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రం లో మళ్ళీ మోడీ ప్రధాన మంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని, మూడవ సారి మోడీ గారు ప్రధాని కావడం ఖాయమని, ముఖ్యంగా తెలంగాణా నుండి అత్యధిక ఎంపీ సీట్లు గెలవబోతున్నామని ధీమా వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమం రాష్ట్ర నాయకులు ,జిల్లా నాయకులు ,డివిజన్ నాయకులు ,వివిధ మోర్చల నాయకులు , కార్యకర్తలు అభిమానులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# లాస్య నందిత మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతికి గురయిన ఎల్బినగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి



**ఎల్బీనగర్ ,అక్షిత ప్రతినిధి**

ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అనతి కాలంలోనే తండ్రికి తగ్గ తనయ అన్నట్టు గెలిచిన కొద్ది రోజులకే ఇలా అకాల మరణం చెందడం తీవ్ర మనస్థాపానికి గురిచేసింది. వాళ్ల నాన్న సాయన్న ఎంతో మంచి వ్యక్తి అని తర్వాత జరిగిన జనరల్ ఎలక్షన్స్లో గెలిచిన అతి పిన్న వయసులో గెలిచి నాలుగు నెలలలో ప్రజలకు అందుబాటులో ఉంటూ సికింద్రాబాద్ కంటోన్మెంట్ ప్రజల హృదయాలను గెలిచి అనతి కాలంలోనే ఇలా జరగడం కంటోన్మెంట్ ప్రజలకు మరియు టిఆర్ఎస్ పార్టీకి తీరని లోటు అని కొనియాడారు.

# ప్రసన్న రాణి కలిసిన కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్

**సిద్ధిపేట, అక్షిత ప్రతినిధి :**

సిద్ధిపేట మునిసిపల్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన ప్రసన్న రాణి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిద్ధిపేట పట్టణ ప్రధాన కార్యదర్శి గ్యదరి మధు, సిద్ధిపేట పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు కోలన్ నరేష్, సిద్ధిపేట పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గయాజుద్దీన్, హబీబ్ లతీఫ్, గడ్డం సంతోష్ గౌడ్, చేపూరి సిద్ధి రాములు గౌడ్, నజ్జు తదితరులు పాల్గొన్నారు.

# క్యాంపస్ అంబాసిడర్స్ కి ఎన్నికల శిక్షణా కార్యక్రమం.



**సూర్యాపేట /అక్షిత ప్రతినిధి:**

ఎన్నికలలో ఓటరుని చైతన్యవంతం చేయటం కాలేజీలలో చదువుతున్న విద్యార్థులని నూతన ఓటర్లు గా నమోదు చేయటం లాంటి కార్యక్రమాల పైన, ఓటింగ్ మిషన్ల మీద ఓటింగ్ చేసే విధానం మీద అవగాహన కల్పించడానికి ఈరోజు కలెక్టరేట్ కార్యాలయంలో వివిధ కాలేజీల నుండి వచ్చిన క్యాంపస్ అంబాసిడర్స్ గా నియమించ బడినటువంటి విద్యార్థులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించబడిందని స్వీప్ నోడల్ అధికారి కె అశోక్ తెలిపారు. దీనిలో విద్యార్థులకు, నైతిక ఓటింగ్ ఎలా ప్రోత్సహించాలి కొత్త ఓటర్లు నమోదు చేసుకునే విధానం పాల్పడకుండా ఉండటం కోసం అంబాసిడర్ గా చేయాల్సినటువంటి పనుల గురించి మాస్టర్ ట్రైనర్ రమేష్ , పబ్బతి వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ లతో వివరించడం జరిగింది. దీనిలో ట్రైనింగ్ నోడల్ అధికారి శ్రీధర్ రెడ్డి అలాగే ఎలక్షన్ సూపరిడెంట్ శ్రీనివాస రాజు , డిఐఓఎస్ కృష్ణయ్య, ప్రతాప్ , సీనయ్య తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులు జాబ్ మేలను సద్వినియోగం చేసుకోవాలి

**కాంగ్రెస్ యూత్ నాయకులు నోముల ప్రవీణ్**

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ఆధ్వర్యంలో నకిరేకల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువతి, యువకులు సద్విని యోగం చేసుకోవాలని కాంగ్రెస్ యూత్ నాయకులు నోముల ప్రవీణ్ కోరారు. ఈ సందర్భంగా ఆయన శు క్రవారం నాడు విలేకరులతో మాట్లాడుతూ... ఈనెల 25 ఆదివారం రోజున నిర్వహిస్తున్న జాబ్‌మేళా ద్వారా సుమారు 5వేల మంది నిరుద్యోగులకు 65 పరిశ్రమల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించను న్నట్లు తెలిపారు.



# ఘనంగా అభయాంజనేయ స్వామి దేవాలయ వార్షికోత్సవం







## కన్నుల పండుగగా సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం

**కోదాడ అక్షిత ప్రతినిధి**

అభయాంజనేయ స్వామి దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణ పరిధిలోని శ్రీరంగాపురం గ్రామంలో శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ 21వ వార్షికోత్సవం సందర్భంగా దేవాలయ అధ్యక్షులు వనపర్తి రామయ్య ఆధ్వర్యంలో శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం దేవాలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. భక్తులు స్వామివారి కల్యాణాన్ని తిలకించి అన్నదాన కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వీనపల్లి చెన్నారావు టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తువరపు పాండురంగారావు మాజీ సర్పంచ్ పారా సీతయ్య మున్సిపల్ చైర్పర్సన్ సామినేని ప్రమీల రమేష్, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, వార్డు కౌన్సిలర్ కందుల చంద్రశేఖర్, దేవాలయ కమిటీ కోశాధికారి బెక్కం వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు మల్లు దుర్గారెడ్డి, కుర్రి నర్సయ్య, పల్లా వెంకటేశ్వర్లు, చిత్తలూరి రామయ్య, కమిటీ సభ్యులు మల్లు బిక్షా రెడ్డి, దాచేపల్లి నరేష్, వనపర్తి వీరయ్య, పల్లా నరసయ్య, బులిశెట్టి నారాయణ , పరిపూర్ణాచారి, గోవర్ధన్, రమేష్, సైదా తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించాలి

## -జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారి రవిబాబు

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారి రవిబాబు చీఫ్ సూపెరింటెండెంట్లు డిపార్ట్మెంటల్ అధికారులకు సూచించారు. ఈ నెల 28 నుండి మార్చి 19 వరకు ఉదయం 9 గంటల నుండి మధ్యాన్నం 12 గంటల వరకు కొనసాగనున్న ఇంటర్మీడియట్ ప్రథమ ద్వితీయ పరీక్షల నిర్వహణపై శుక్రవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలోఅధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విధులు కేటాయించిన అధికారులు వెంటనే ఆయా పరీక్షా కంద్రాలను సందర్శించి ఫర్నీచర్, విద్యుత్ మంచినీరు వెలుతురు వంటి మౌలిక సదుపాయాలును పరిశీలించి ఏమైనా లోటుపాట్లు ఉంటె తెలిపితే తగు చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా ఆర్టీసీ బస్సులు నడిపేలా చర్యలు తీసుకోవడంతో పాటు పరీక్షా కేంద్రాలవద్ద ప్రథమ చికిత్స ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. జిల్లాలో ప్రథమ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 36578 మంది పరీక్షలు వ్రాయనున్నారని ఇందుకోసం 70 కేంద్రాలలో పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. సిసి కేమేరా నిఘాలో పరీక్షలు కొనసాగుతాయని ఎటువ ంటి మాల్ ప్రాక్టీస్ దుర్వినియోగా లకు అవకాశం ఇవ్వకుండా పరీక్షలు సజావుగా నిర్వహించా లన్నారు. అధికారులకు ఇచ్చిన బుక్ లెట్ లోని మార్గదర్శకాలను ఖచితంగా పాటిస్తూ విద్యార్థులకు నిర్దారిత సమయంలో ప్రశ్నానా పత్రాలు, జవాబు పత్రాలు అందించాలని వాటిపై విద్యార్థులు హాల్ టికెట్ సరిగ్గా వేసేలా ఇన్విజిలేటర్ సంతకం చేసేలా చూడాలన్నారు. విద్యార్థులు గంట ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా చూడాలని ఉదయం 9.00 గంటల తరువాత పరీక్షా కేంద్రానికి అనుమతించారాదని స్పష్టం చేశారు. స్మార్ట్ ఫోన్లు మొబైల్స్ స్మార్ట్ వాచీలు తదితర ఎలక్ట్రానిక్ గాడ్జెస్ పరీక్షా కేంద్రాలలో అనుమతించబడవని అన్నారు. సిట్టింగ్ ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తాయ న్నారు. జవాబుపత్రాలను క్లోస్డ్ కంటైనెర్ లో తరలించేలా చూడాలని తపాలా శాఖకు సూచించారు. పరీక్షా కేంద్రాలకు సమీపంలో జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని 144 సెక్షన్ అమలు చేయాలనీ రెవెన్యూ పోలీస్ అధికారులను సూచించారు. ఈ సమావేశంలో హైపవర్ కమిటీ డాక్టర్ శ్రీనివాసరావు మెంబెర్స్ వెంకటేశ్వరరావు సింహాచలం వీరభద్రం చీఫ్ సూపెరింటెండెంట్లు శాఖాపర అధికారులు తదితరులు పాల్గొన్నారు.